www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 82 | మంగళవారం | 14, జనవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



పాఠకులకు, ప్రకటనకర్తలకు, కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు

## సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు

నేడు సంక్రాంతి పండగ సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు(బుధవారం) సంచిక వెలువడదు. పునర్దర్శనం గురువారం.

- ఎడిటర్



### ఎన్నికల నిర్వహణ హామీ
## నిలబెట్టుకున్న మోడీ

- కాశ్మీర్‌లో ప్రశాంతంగా ఎన్నికలతో సీఎంను అయ్యా
- ప్రధాని మోడీపై ప్రశంసలు కురిపించిన ఒమర్ అబ్దుల్లా



**శ్రీనగర్,జనవరి13(వార్త వేదిక సూర్య):** జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చినట్లుగానే ప్రధాని మోడీ విజయవంతంగా ఎన్నికలు నిర్వహించారని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీని కొనియాడారు. మోదీ మూడోసారి ప్రధానిగా అధికారం చేపట్టిన తర్వాత శ్రీనగర్‌లో జరిగిన

మిగతా 2లో..

## ఎక్కడా సమన్వయ లోపం లేదు

- సమిష్టి నిర్ణయాలతో ముందుకు
- సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు తగవు
- స్పష్టం చేసిన టిటిడి ఈవో, చైర్మన్



**తిరుమల,జనవరి13(వార్త వేదిక సూర్య):** తిరుపతి తొక్కిసలాట ఘటన తర్వాత సోషల్ మీడియాలో టీటీడీపై రకరకాల పోస్టులు పెడుతున్నారు. అయితే, సోషల్‌మీడియాలో టీటీడీపై తప్పువు వార్తలు ప్రచారం చేయడం దురదృష్టకరం అని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. తిరుమల అన్నమయ్య భవన్‌లో సోమవారం టిటిడి ఈవో, టిటిడి అదనపు ఈవోలతో కలసి టిటిడి ఛైర్మెన్ మీడియా సమావేశం ఏర్పాటు

మిగతా 2లో..

### అనర్హులకు ఇళ్లు వస్తే
## కలెక్టర్లదే బాధ్యత

- మంత్రి కోమటిరెడ్డి సున్నితంగా హెచ్చరిక



**ఖమ్మం,జనవరి13(వార్త వేదిక సూర్య):** అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాల్సి ఉందని, భవనాలు ఉన్న వారికి ఇళ్లు ఇస్తే మొదటి బాధ్యులు కలెక్టర్ అవుతారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అర్హులైన వారికి ఇళ్లు రావాలన్నారు. అధికారులు, సిబ్బంది కీలక పాత్ర వహించాల్సి వుంటుంది.. అధికారులు, సిబ్బంది అలసత్వం ఉండొద్దు.. గ్రామాలు మీ ఇళ్లు అనుకుని పని చేయండి అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూచించారు. జిల్లాలో మంత్రి

మిగతా 2లో..

# పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ

- పెట్టుబడుల సమీకరణ, వాటి పురోగతి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమీక్ష



**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** పెట్టుబడులకు గమ్య స్థానంగా ఇప్పటికే తెలంగాణ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. దేశ విదేశాల్లో పేరొందిన కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణముందని అభిప్రాయ పడ్డారు. ఫ్యూచర్ సిటీగా వెలుగొందుతున్న హైదరాబాద్ సిటీలో ఉన్న సానుకూలతలను ప్రపంచ వేదికపై పరిచయం చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానం అందరినీ ఆకర్షిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తొలి ఏడాదిలోనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివద్ధి పనులన్నీ తెలంగాణనుబలమైనఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాయని అన్నారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో పరిశ్రమల శాఖపై అధి కారులతో

మిగతా 2లో..

- పటిష్ట భద్రతను ఏర్పాటు చేసిన అధికారులు
- జడ్ మోడ్ సొరంగం పొడవు 6.5 కిలోమీటర్ల
- టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు

## జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ




**న్యూఢిల్లీ, జనవరి 13 (వార్త వేదిక సూర్య):** ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం జమ్ము కశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు. ప్రధాని రాక నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. టన్నెల్ ప్రారంభోత్సవంలో జమ్ముకశ్మీర్ ముఖ్య మంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ నుంచి కార్గిల్ వెళ్లే దారిలో శ్రీనగర్–లేహ్ జాతీయ రహదారిపై ఈ టన్నెల్‌ను నిర్మించారు.

ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ. 2,500 కోట్లు ఖర్చు

మిగతా 2లో..





# కిషన్ రెడ్డి నివాసంలో సంక్రాంతి వేడుకలు

- ముఖ్య అతిథిగా ప్రధాని మోదీ
- ప్రత్యేక అతిథిగా చిరంజీవి

**ఢిల్లీ,జనవరి13(వార్త వేదిక సూర్య):** కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నివాసంలో ఈ సాయంత్రం సంక్రాంతి వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా, చిరంజీవి ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. ఈ సంబరాలకు కేంద్రమంత్రులు, పీవీ సింధు, ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ నాగేశ్వరరెడ్డి వంటి వివిధరంగాల ప్రముఖులు హాజరయ్యారు.

ప్రముఖ సినీగాయని సునీత తన పాటలతో అందరినీ అలరించారు. ప్రధాని మోదీతో కలిసి చిరంజీవి జ్యోతి ప్రజ్వలన చేశారు. కిషన్ రెడ్డి ప్రధాని మోదీకి వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరిం చారు.ఇక, సంక్రాంతి వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

### పేదల సొంత ఇంటి
## కల నెరవేరబోతోంది

- పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోంది
- మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన పొంగులేటి

**ఖమ్మం,జనవరి13(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోందని రాష్ట గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని

మిగతా 2లో..





### మరెక్కడా లేని విధంగా
## తెలంగాణ పథకాలు

- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు 45 వేల కోట్ల ఖర్చు
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**ఖమ్మం,జనవరి13(వార్త వేదిక సూర్య):** ప్రజా సంక్షేమం కోసం దేశంలో ఎక్కడ కూడా తెలంగాణలో ఉన్నటువంటి వంటి పథకాలు లేవని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రైతు రుణం, ధాన్యం బోనస్ చారిత్రాత్మకమైన

మిగతా 2లో..



### లాస్ ఏంజిల్స్‌లో
## ఆరని కార్చిచ్చు

- ఇప్పటి వరకు 24మంది దుర్మరణం
- న్యూ ఇయర్ వేడుకల బాణాసంచా కొంపముంచింది
- పలు కోణాల్లో దర్యాప్తు ముమ్మరం

**లాస్‌ఏంజిల్స్,జనవరి13(వార్త వేదిక సూర్య):** అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లో కార్చిచ్చు వ్యాప్తి కొనసాగుతోంది. వేగంగా వీస్తున్న గాలులతో మంటలు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. దీంతో వేలాది ఇండ్లు కాలి బూడిదవుతున్నాయి. లక్షల కోట్ల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లుతోంది. ప్రాణనష్టం సైతం క్రమంగా పెరుగుతోంది. ఇప్పటి వరకూ అందిన సమాచారం ప్రకారం.. కార్చిచ్చులో మరణించిన వారి సంఖ్య

మిగతా 2లో..

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

### తెలుగు ప్రజలకు
## సీఎంల శుభాకాంక్షలు

- సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బాబు, రేవంత్

**హైదరాబాద్,జనవరి13 (వార్త వేదిక సూర్య):** కొత్త ఏడాదిలో వచ్చే తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు జరిగే ఈ పండుగ తొలిరోజు భోగి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు తెలుగు ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. భోగిమంటలతో సమస్యలు తీరిపోయి ప్రతి ఇంటా భోగ భాగ్యాలు కలగాలని ఇద్దరు సీఎంలు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికి సీఎం



చంద్రబాబు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. 'పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని, పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగభాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ఆశలు, ఆశయాలూ తీర్చడానికి ప్రజాప్రతినిధులుగా మేం అన్ని వేళలా మీతోనే ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. మీ అందరికి మరొక్క మారు భోగి పండుగ శుభాకాంక్షలు.' అని ట్వీట్ చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలుగు ప్రజలకు భోగి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు చెప్తూ ఇలా ట్వీట్

మిగతా 2లో..



# యూపీకి కాసులు కురిపించనున్న కుంభమేళా

**దాదాపు రూ.2 లక్షల కోట్లు వచ్చే అవకాశం**

**ప్రయాగ్‌రాజ్, జనవరి 13 (వార్త వేదిక సూర్య):** ఉత్తరప్రదేశ్‌లో మహా కుంభమేళా ప్రారంభమైంది. తొలి రోజు ఉదయం గంగా , యమునా, సరస్వతి నదులు కలిసిన త్రివేణి సంగమం వద్ద దాదాపు 50 లక్షల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు చేశారు. ప్రపంచంలోనే అత్యధిక మంది సమ్మేళనమైన కార్యక్రమంగా ఈ మహా కుంభమేళా రికార్డుల్లోకి ఎక్కనుంది. ఈ కుంభమేళాకు దాదాపుగా 45 కోట్ల మందికిపైగా భక్తులు తరలివస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఇది అమెరికా, రష్యా దేశాల జనాభా కంటే కూడా ఎక్కువ కావడం గమనార్హం. కుంభమేళా ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి జరుగుతుంది. అయితే ఇప్పుడు జరిగేది మహా కుంభమేళా. ఈ మహా కుంభమేళా 144 ఏళ్లకు ఒకసారి జరుగుతుంది. ఇవాళ ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు

మిగతా 2లో..



కుంభమేళాకు హాజరైన ఆపిల్ సహ వ్యవస్థాపకులు దివంగత స్టీవ్ జాబ్స్ భార్య

### వేడెక్కుతున్న
## ఢిల్లీ ఎన్నికల ప్రక్రియ

- నామినేషన్ వేసిన సిఎం అతిషి

**న్యూఢిల్లీ,జనవరి13(వార్త వేదిక సూర్య):** దేశ రాజధాని దిల్లీలో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగ నున్నాయి. పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రధాన పార్టీల ప్రచారం వేడెక్కింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సోమవారం నామినేషన్ పత్రాలను సమర్పించారు. కల్కాజీ నియోజకవర్గం నుండి ఆమె పోటీకి దిగుతున్న సంగతి తెలిసిందే. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు కల్కాజీ నియోజకవర్గంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో అతిషితో పాటు ఆప్ నేత మనీష్ సిసోడియా కూడా పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధి కోసం గత ఐదేళ్లుగా అవిశ్రాంతంగా కృషి



చేశానని అన్నారు. కల్కాజీ ప్రజలు తన కుటుంబమని, వారు తనను సోదరిగా, కుమార్తెగా భావిస్తారని అన్నారు. తాను కేవలం ఈ నియోజకవర్గ ప్రతినిధిని మాత్రమే కాదని,

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## ఎన్నికల నిర్వహణ హామీ నిలబెట్టుకున్న మోడీ

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు. అప్పుడే కశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహిస్తామని ప్రజలకు వాగ్దానం చేశారని అన్నారు. అన్నట్లుగానే నాలుగు నెలలలోపు జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యిందని పేర్కొన్నారు. దాని ఫలితంగానే నేడు తాను ముఖ్యమంత్రి పదవిలో ఉన్నానన్నారు. జమ్మూ కశ్మీర్ ఎన్నికల్లో అన్ని ప్రాంతాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారని.. ఎక్కడా రిగ్గింగ్, అధికార దుర్వినియోగం జరిగినట్లు ఫిర్యాదులు లేవని పేర్కొన్నారు. అదే విధంగా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తానని ఇచ్చిన హామీని ప్రధాని త్వరలో నెరవేరుస్తారని నమ్ముతున్నానని అన్నారు. మళ్లీ భారత దేశంలోని ఒక రాష్ట్రంగా జమ్మూకశ్మీర్ అవతరిస్తుందని అన్నారు. ప్రధాని మోదీ కృషి వల్ల సరిహద్దుల్లో శాంతిభద్రతలు కొలిక్కి వచ్చాయని ఒమర్ అన్నారు. పర్యటకపరంగా కూడా కశ్మీర్ అభివృద్ధి చెందుతోందని తెలిపారు. శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై సోన్‌మార్గ్ ప్రాంతంలో నిర్మితమైన జడ్-మోడ్ సొరంగాన్ని నేడు ప్రధాని మోదీ ప్రారంభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సొరంగం ప్రారంభంతో ఎగువ ప్రాంతాల ప్రజలు ఇకపై మైదాన ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని.. ఏడాదిలో ఏ సీజన్‌లోనైనా లద్దాఖ్‌ను రహదారి మార్గం ద్వారా చేరుకోవడానికి వీలవుతుందని అన్నారు. దీనివల్ల సోన్‌మార్గ్‌కు పర్యటకుల రాక కూడా పెరగనుందని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో జమ్మూకశ్మీర్‌లో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజల అభివృద్ధి కోసం పాటుపడతానని హామీ ఇచ్చారు. జమ్మూకశ్మీర్‌ను మళ్లీ రాష్ట్రంగా మారుస్తామని అన్నారు. కశ్మీర్ యువత చేతిలో రాళ్లను వదిలేసి విద్య, అభివృద్ధి వైపు వెళ్లాలని ఎదురు చూస్తున్నారని అన్నారు.

## అనర్హులకు ఇళ్లు వస్తే కలెక్టర్లదే బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మీటింగ్ కారణంగా ఆలస్యంగా వచ్చానన్నారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటనలు ఉంటాయని తెలిపారు. అక్రమాలు జరుగకుండా చూడాలన్నారు. అలాగే, ప్రజా పాలనలో ప్రజలు ఎంతో ఆశతో, నమ్మకంతో ఈ ప్రభుత్వాన్ని గెలిపించారు అని రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి తెలిపారు. వారి కోసం ఒక్కొక్కటిగా పని చేసి పెడుతున్నాం.. ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇళు ,, రైతు భరోసా లాంటి కార్యక్రమాలు జనవరి 26 నుంచి అమలు చేస్తామన్నారు. దీనికి గాను సీఎం రేవంత్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. దానికి మంత్రులు, అధికారులు అందరు హాజరయ్యారు.. ప్రతి అర్హుడైన పేదవాడికి న్యాయం జరిగేలా ఈ ప్రభుత్వం చూస్తుందన్నారు. అర్హుడైన ప్రతి రైతుకు రైతు భరోసా అందిస్తాం.. రెవెన్యూ మంత్రి కూడ ఖమ్మం జిల్లాకు చెందిన వాడే ఆయన దగ్గర ఉండి మరి మీకు ఇందిరమ్మ ఇళు ఇస్తారు. 16 నుంచి 26 వరకు అధికారులు కష్టపడి, ప్రతి గ్రామానికి వెళ్ళి సర్వే చేయాలి. పేదలకు ఇళ్లు అందేలా చూడాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు.

## జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. భారత రక్షణ రంగానికి వ్యూహాత్మకంగా ఈ టన్నెల్ చాలా కీలకం కానుంది. ఈ జడ్ మోడ్ సొరంగం 6.5 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ టన్నెల్ ద్వారా ఏ సీజన్‌లోనైనా లడఖ్‌కు చేరుకోవడానికి వీలవుతుంది. టన్నెల్‌కు సంబంధించి 2015లో ప్రారంభమైన నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి. ఈ జెడ్ మోడ్ టన్నెల్ భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. దాదాపు సముద్రమట్టానికి 8,500 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మించారు. అత్యంత శీతలమైన లడఖ్‌ను ఏ సీజన్‌లో అయినా సందర్శించేందుకు ఈ టన్నెల్ ఉపయోగపడనుంది. ఈ సొరంగం రవాణా



వ్యవస్థతోపాటు రక్షణ వ్యవస్థకు కూడా కీలకం కానుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి టన్నెల్ ద్వారా వెళ్లొచ్చు. జమ్ముకశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది. గతంలో కార్గిల్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడగా భారత్ ఏకంగా యుద్ధమే చేయాల్సి వచ్చింది. శీతాకాలంలో తీవ్రంగా మంచు కురిసే సమయాన్ని ఆసరా చేసుకుని ఉగ్రవాదులు భద్రతాబలగాలపై దాడులకు తెగబడ్డారు. అప్పట్లో కార్గిల్ ప్రాంతం పాకిస్థాన్ ఉగ్రవాదుల హస్తగతమైతే శ్రీనగర్ లేహ్ మధ్య రాకపోకలు నిలిచిపోయేవి. ఇప్పుడు సొరంగం ద్వారా సైన్యం కార్గిల్‌కు వేగంగా చేరుకునే అవకాశం ఉంది.

## పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోంది

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేస్తోందని అన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గం కుసుమంచిలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇళ్లను సోమవారం ప్రారంభించారు. రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన ఇంటిని మంత్రి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఎన్ని కుట్రలు, ఎన్ని ఆటంకాలు ఎదురైనా పేదల కల నెరవేర్చుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో రాజకీయాలు, కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఒక్క రూపాయి ఎవరికీ ఇవ్వాల్సిన పని లేదని స్పష్టం చేశారు. కేవలం పేదవారయితే చాలు ఇందిరమ్మ ఇల్లు వస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు నిరంతర పక్రియ అని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రంలో పేదవాడికి తీయని కబురు చెబుతున్నామని అన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయబోతున్నామని అన్నారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగబోతోందన్నారు. రైతులకు రైతు బంధు పథకం ద్వారా ఎకరాకు రూ. 12 వేలు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాష్ట్రంలో భూమి లేని నిరుపేదలకు దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇందిరమ్మ భరోసా పథకం ద్వారా రూ.12 వేలు రెండు విడతలుగా ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## మరెక్కడా లేని విధంగా తెలంగాణ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

పథకాలు తెలంగాణ సర్కార్ ఇస్తుందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లకు 45 వేల కోట్ల రూపాయాలు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసాకు 19 వేల కోట్ల రూపాయలు, ఆత్మీయ భరోసాకు 2 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇక, ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అన్ని పథకాలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ప్రతి స్కీంలో కన్ఫ్యూజన్ ఏం లేదు.. పథకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నాం.. అలాగే, ఉపాధి హామీ పథకంలో సభ్యులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అర్హులు అని వెల్లడించారు. ఇందులో సెంట్ భూమి లేని వారికి వర్తిస్తుంది అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన స్పష్టత ప్రభుత్వం దగ్గర ఉంది. అధికారులు ఇందిరమ్మ కమిటీలు సమన్వయంతో పని చేయాలి అని సూచించారు. గ్రామాల్లో గ్రామసభ డయాస్ ఏర్పాటు చేసి చర్చించాలి.. గ్రామాల్లో ముడు చోట్ల ప్లెక్సీలని ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

# ఎక్కడా సమన్వయ లోపం లేదు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. దర్శన టిక్కెట్లు తిరుపతిలోనే జారి చేస్తామని స్పష్టం చేశారు.. అయితే, మార్పులు చేయాల్సి వస్తే వచ్చే ఏడాదికి నిర్ణయం తీసుకుంటాం అన్నారు.. తొక్కిసలాట ఘటనపై సీఎం నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు.. ఆ ఒక్క ఘటన మినహా మిగిలినవి అన్ని బాగా జరిగాయని తెలిపారు. తిరుమల శ్రీవారి భక్తులకు మరింత మెరుగైన, పటిష్టమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటున్నామని టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు మాట్లాడుతూ శ్రీవారి భక్తులకు పాదర్శకంగా సేవలు అందించేందుకు పాలక మండలిలో సమిష్టిగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. పాలకమండలి తీసుకునే నిర్ణయాలను అమలు చేయడంలో కొన్ని సాంకేతిక కారణాలతో ఆలస్యం అవుతుం డవచ్చునేమో కాని, ఆలస్యం అవుతోందని తొందరపడి అసత్య ప్రచారం చేయవద్దని మీడియాను విజ్ఞప్తి చేశారు. తిరుమల విషయంలో ఒకటికి రెండు సార్లు పరిశీలించి, సంబంధిత వ్యక్తుల నుంచి వాస్తవ సమాచారాన్ని తెలుసుకుని వార్తలు రాయాలని సూచించారు. ఒకరిద్దరు మీడియా, సోషల్ మీడియాలో టిటిడి ఛైర్మెన్ కు, ఈవో శ్రీ శ్యామల రావుకు మనస్పర్థలు ఉన్నాయంటూ వార్తలు రాయడం సరికాదన్నారు. వైకుంఠ ఏకాదశికి శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలు అందించామన్నారు. విద్యుత్ కాంతులు, పుష్పాలంకరణలు, క్యూలైన్లు, శ్రీవారి దర్శనం, అన్న ప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలలో మరింత నాణ్యతగా అందించామన్నారు. తిరుపతిలో జరిగిన తోపులాట సంఘటన జరగడం సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు, తమను, దేశాన్ని, ప్రపంచాన్ని భాధించిందన్నారు. ఈ సంఘటనలో మృతి చెందిన కుటుంబాలకు, తీవ్రంగా గాయపడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే 31 మందికి పరిహారం అందించామని, మరో 20 మందికి రెండు మూడు రోజుల్లో పరిహారం అందిస్తామన్నారు. చిన్న పొరపాట్లు చేయకుండా చాలా ముందు జాగ్రత్తతో సేవలు అందిస్తున్నామన్నారు. టిటిడికి సంబంధించి సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయవద్దని టిటిడి ఈవో శ్రీ జె.శ్యామలరావు విన్నవించారు. కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియా చేస్తున్న అసత్య వార్తలను నమ్మవద్దని సూచించారు. టిటిడిలో పాలక మండలిలో చర్చించి తీసుకునే నిర్ణయాలను అమలు చేయడం తమ బాధ్యతన్నారు. టిటిడి ఛైర్మెన్ , ఈవో మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవు, సమన్వయ లోపం అసలు లేదన్నారు. టిటిడి ఛైర్మెన్ ను నేను ఏకవచంతో మాట్లాడినట్లు వచ్చిన వార్తలు నిజం కాదన్నారు. సాధారణ భక్తులకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సూచించిన సూచన మేరకు అమలు చేస్తున్నామన్నారు.

గత 6 నెలల కాలంలో భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలు, నెయ్యి సేకరణ, వసతి తదితర సేవలు అందిస్తున్నామన్నారు. టిటిడిలో దళారి వ్యవస్థను పూర్తిగా కట్టడి చేస్తున్నామని, ఆన్‌లైన్‌లో మోసాలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా టిటిడి విజిలెన్స్ విభాగం గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టిటిడిలో విజన్ డాక్యుమెంట్ ప్రకారం మాస్టర్ ఎలాన్‌ను అమలు చేస్తున్నామన్నారు.

భక్తుల సౌకర్యార్థం అవసరమైన సందర్భాలలో వివిధ రంగాల నిపుణుల సూచనలు, సహకారం తీసుకోవడం గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు టిటిడి ఈవో మాట్లాడుతూ, తిరుమలలో భక్తులకు శ్రీవారి దర్శనం, క్యూలైన్లు, అన్నప్రసాదాలు, కంపార్ట్‌మెంమెంట్ల నిర్వహణ, వసతి, మరుగుదొడ్ల నిర్వహణ, తదితర అంశాలు పూర్తిగా టిటిడి పరిధిలో ఉంటుందన్నారు, తిరుపతిలో జన రద్దీని ఎలా అదుపు చేయాలి, జన రద్దీ నిర్వహణ, క్యూలైన్ మేనేజ్మెంట్, భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్లు ఎక్కడ ఏర్పాటు చేయాలి, ఎంత ఎత్తులో ఉండాలి, ఎన్ని ఏర్పాటు చేయాలి, వాటి పటిష్టత ఎంత ఉండాలనే అంశాలు పూర్తిగా జిల్లా మేజిస్ట్రేట్, జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ఉంటుందన్నారు. వారి సూచనల మేరకు టిటిడి ఏర్పాట్లు చేసిందన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో సమన్వయం చేసుకుని, వారి సూచనల మేరకు టోకెన్లు జారీ చేస్తామన్నారు. ఎక్కడైనా జన రద్దీని పూర్తిగా అదుపు చేయాల్సిన బాధ్యత జిల్లా ఎస్పీ చేతిలో ఉంటుందన్నారు. భక్తుల తోపులాట అంశంపై జ్యూడిషియల్ ఎంక్వైరీ జరుగుతోందని, న్యాయ విచారణలో పూర్తి విషయాలు వెల్లడవుతాయన్నారు.

ఇక, టీటీడీలో సమన్వయం లోపం ఉందంటూ జరుగుతోన్న ప్రచారాన్ని ఈవో శ్యామలరావు కొట్టిపారేశారు. టీటీడీలో సమన్వయ లోపం లేదని స్పష్టం చేసిన ఆయన.. టీటీడీలో చైర్మన్ కీలకం.. పాలకమండలిలో చర్చించి తీసుకున్న నిర్ణయాలు అమలు చేశాం అన్నారు. అయితే, బైరాగిపట్టెడ లో భక్తులను అనుమతించే సమయంలో ప్రోటోకాల్ మేరకు విధానం పాటించలేదన్నారు.. చైర్మన్ కి నాకు మధ్య ఎలాంటి విభేదాలు లేవు.. ఆరు నెలలుగా ఎన్నో మంచి పనులు చేశాం.. వాటిని పక్కన పెట్టేసి తొక్కిసలాట ఘటన పైనే విమర్శలు చేస్తున్నారని టీటీడీ ఈవో శ్యామలరావు ఆవేదన వ్యక్తం చేశారు.తిరుమలలో ప్రతి భక్తుడికి నాణ్యమైన సేవలు అందించేందుకు గత ఆరు నెలలుగా అనేక సంస్కరణలు తీసుకువస్తున్నామని అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. దాతల విభాగాన్ని పూర్తిగా ఆడిట్ చేయించి అర్హులైన దాతలకు సేవలు అందేలా, మధ్యవర్తులను పూర్తిగా నిషేధించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

భక్తులకు వసతి ఎవరికి కేయించాలో తెలియని అగమ్య పరిస్థితి నుంచి మరింత పూర్తి పారదర్శకంగా వసతి గదులు కేటాయిస్తున్నామన్నారు. రాబోవు రోజులలో వసతి గదులు కేటాయింపులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తుల వాట్సాప్‌కే పూర్తి సమాచారం, రిజిస్ట్రేషన్ చేసే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల భక్తులు ఎక్కువసేపు వేచియుండకుండా శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామని అన్నారు. విచక్షణ కోటాను, మానవ జోక్యాలను తగ్గించి భక్తులకు త్వరితగతిన దర్శనం చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా తిరుమల శ్రీవారి దర్శనాన్ని అన్ని తరగతుల వారికి భేషుగ్గా ఏర్పాటు చేశామన్నారు.

## లాస్ ఏంజిల్స్‌లో ఆరని కార్చిచ్చు

(మొదటి పేజీ తరువాయి)

24కు పెరిగింది. మరణించిన వారిలో అత్యధికంగా ఏటోన్ ÷ర్‌లోనే 16 మంది కాగా, పాలిసేడ్స్‌లో 8 మంది ఉన్నారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇక ఈ అగ్ని ప్రమాదాల్లో సుమారుగా 16 మంది తప్పిపోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. మంటల ధాటికి ఇప్పటి వరకూ 12,000 నిర్మాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. అంతేకాదు, పాలిసేడ్స్‌లో 23,707, ఏటోన్‌లో 14,117ఎకరాలు, కెన్నెత్‌లో 1,052, ముర్సెట్‌లో 779 ఎకరాలు దగ్ధమైనట్లు పేర్కొంది. మంటలను ఆర్పేందుకు కాలిఫోర్నియాతో పాటు అమెరికాలోని తొమ్మిది నగరాలు, మెక్సికోకు చెందిన అగ్నిమాపక బృందాలు పని చేస్తున్నాయి. కాగా, లాస్ ఏంజెల్స్‌లో నివసించే హాలీవుడ్ నటులు వారికి కేటాయించిన నీటి కంటే ఎక్కువ వినియోగించుకున్నారని, దీంతో ఇప్పుడు మంటలు ఆర్పేందుకు నీటి కొరత ఏర్పడిందని మర్శలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా చరిత్రలోనే ఇది అత్యంత వినాశకరమైన ప్రకృతి వైపరీత్యమని కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసోమ్ అన్నారు. కార్చిచ్చు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తుండటం ఆందోళన కలిగిస్తున్నది. ప్రస్తుతం పాలిసేడ్స్ అగ్ని బ్రెంట్‌వుడ్ వైపు మళ్లింది. ఈ ప్రాంతంలో అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌తో పాటు పలువురు క్రీడాకారులు, నటీనటుల ఇండ్లు ఉన్నాయి. దీంతో ఉపాధ్యక్షురాలి హోదాలో చేయాల్సిన తన చివరి విదేశీ పర్యటనను కమలా హారిస్ రద్దు చేసుకున్నారు. మరోవైపు అమెరికాలోని టెక్సాస్, ఒక్లహోమా, మరికొన్ని రాష్ట్రాలను మంచు తుఫాను అతలాకుతలం చేస్తున్నది.లాస్ ఏంజెలెస్‌లోని కార్చిచ్చుల వ్యాప్తి కొనసాగుతూనే ఉంది. కొన్ని చిన్న మంటలను అదుపు చేసినా.. పాలిసేడ్స్, ఏటోన్ ప్రాంతాల్లో వ్యాపించిన మంటలను మాత్రం పూర్తిస్థాయిలో అదుపు చేయలేకపోతున్నారు. మరోవైపు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కాల్చిన బాణాసంచాతోనే ఇది మొదలైనట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటివరకు ఈ అగ్ని ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య 24కు చేరింది. అత్యధికంగా ఏటోన్ ఫైర్‌లోనే 16 మంది ప్రాణాలు కోల్పోగా.. పాలిసేడ్స్‌లో 8 మంది మరణించారు. ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు చెబుతున్నారు. అగ్నికీలల వ్యాప్తిని నెమ్మదింపజేయడానికి కొన్ని రసాయనాలు కలిపిన ఫోస్ చెక్ అనే మిశ్రమాన్ని దాదాపు 9 విమానాలు, 20 హెలికాప్టర్ల సాయంతో నగరంపై వెదజల్లుతున్నారు. పింక్ రంగులో ఉన్న ఆ పదార్థం అక్కడి నిర్మాణాలు, మొక్కలపైనా అవి పడి అగ్నికీలల వ్యాప్తిని నెమ్మదింపజేస్తుంది. దీనిలోని అమ్మోనియం పాలీపాస్ఫేట్ అంతవేగంగా ఆవిరి కాదు. దేనిమీదైనా పడితే సుదీర్ఘకాలం ఉండిపోతుంది. ఇది వృక్షాలపై పడి.. అగ్నికి ఆక్సిజన్ అందకుండా చేయడంతో అవి వేగంగా వ్యాపించలేవు. లాస్ ఏంజెలెస్‌లో అతిపెద్దదైన పాలిసేడ్స్ ఫైర్ కారణం న్యూఇయర్ వేడుకలని అనుమానిస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కాల్చిన టపాసులతో అంటుకొని అక్కడ అగ్నిప్రమాదం జరిగింది. దానిని ఆర్పినా.. మిగిలిన నిప్పునకు బలమైన గాలులు తోడు కావడంతో కార్చిచ్చు రాజుకొన్నట్లు అనుమానిస్తున్నారని వాషింగ్టన్ పోస్టు కథనంలో పేర్కొంది. ఉపగ్రహ చిత్రాలు, రేడియో కమ్యూనికేషన్లు, స్థానికులను ఇంటర్వ్యూ చేసిన అనంతరం పాలిసేడ్స్ ఫైర్ అక్కడే మొదలైందని ఆ పత్రిక చెబుతోంది. సంపన్న ప్రాంతమైన పాలిసేడ్స్ సహా ఇతర ప్రాంతాల్లో విలువైన వస్తువులను వదిలేసి చాలా ఇళ్లు ఖాళీ చేశారు. దొంగలకు అవే లక్ష్యంగా మారుతున్నాయి. ఇప్పటివరకు 29 మంది దొంగలను అరెస్టు చేసినట్లు లాస్ ఏంజెలెస్ కౌంటీ షరీఫ్ రాబర్ట్ లూనా వెల్లడించారు. వీరిలో ఒకరు ఏకంగా అగ్నిమాపక సిబ్బంది దుస్తుల్లో అక్కడ సంచరిస్తున్నట్లు గుర్తించారు. ప్రస్తుతం ఖాళీ ఇళ్లను కాపాడేందుకు 400 మంది నేషనల్ గార్డ్స్‌ను ఇక్కడ మోహరించారు.

ఇక ఇటీవల కెన్నెత్‌ర్‌ను అంటించినట్లు అనుమానిస్తున్న వ్యక్తి మెక్సికో నుంచి వచ్చిన అక్రమ వలసదారుడిగా గుర్తించారు. అతడి నుంచి బ్లోటార్చ్‌ను కూడా స్వాధీనం చేసుకొన్నట్లు అధికారులు పేర్కొన్నారు. లాస్ ఏంజెలెస్‌లో ప్రైవేటు డ్రోన్లు అగ్నిమాపక విమానాలకు ప్రాణాంతకంగా మారాయి. తాజాగా ఓ డ్రోన్ సూపర్ స్కూపర్‌ను ఢీకొంది. ఈ ఘటనలో విమానం దెబ్బతింది. అసలే వనరులు చాలక లాస్ ఏంజెలెస్ ఇబ్బందిపడుతున్న వేళ ఈ డ్రోన్లు తలనొప్పిగా మారాయి. తాజాగా ఆ డ్రోన్ ఆపరేటర్ కోసం ఎఫ్‌బీఐ గాలింపు మొదలుపెట్టింది.

## పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహిం చారు. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

జనవరి 20 నుంచి దావోస్ పర్యటన నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడుల సమీకరణ, వాటి పురోగతిని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమీక్షించారు. గత ఏడాది ప్రభుత్వం తో ఒప్పందం చేసుకున్న ఏయే కంపెనీలు రాష్ట్రంలో కార్య కలాపాలను ప్రారంభించాయి. అవి ఏయే దశలో ఉన్నాయని ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. తొలి ఏడాదిలో రాష్ట్రానికి భారిగా పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. గత ఏడాది దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో చేసుకున్న ఒప్పందాలతో రాష్ట్రానికి రూ.40232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 14 ప్రముఖ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చాయి. దాదాపు 18 ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదిరాయి. వీటిలో దాదాపు 17 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. పది ప్రాజెక్టులు వివిధ దశల్లో వేగం పుంజుకున్నాయని, ఏడు ప్రాజెక్టుల అమలు ప్రారంభ దశలో ఉందని తెలిపారు. కంపెనీల వారిగా పురోగతిని మంత్రి శ్రీధర్ బాబు తో సీఎం చర్చించారు.

ఈ నెల 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు ముఖ్యమంత్రి దావోస్ లో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఈ పర్యటన లో ఉంటారు. సింగపూర్ లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలతో పాటు ఇతర పెట్టుబడులకు సంబంధించి సంప్రదింపులు జరుపుతారు. దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు.

ఈ ఆరు రోజుల పర్యటనకు సంబంధించిన షెడ్యూలుతో పాటు, అక్కడ జరిగే సదస్సులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశాల ప్రణాళికను అధికారులు సీఎంకు వివరించారు.

## ఎంఎల్‌ఏ కౌశిక్‌రెడ్డి అరెస్టు

**హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్న కరీంనగర్ పోలీసులు**

**కలెక్టరేట్‌లో ఎంఎల్‌ఏ సంజయ్‌తో దురుసు ప్రవర్తనపై మూడు కేసులు**

**నమోదు కౌశిక్‌రెడ్డి వ్యవహారశైలిపై స్పీకర్ ఆగ్రహం**

**చర్యలుతీసుకోవాలని సభాపతికి ఫిర్యాదు**

**అరెస్టు దుర్మార్గమైన చర్య, ప్రశ్నిస్తే అణిచివేతలా? : కెటిఆర్**

**బేషరతుగా విడుదల చేయాలని బిఆర్ఎస్ డిమాండ్**



**కరీంనగర్, జనవరి 13 (వార్త వేదిక సూర్య):** హుజురాబాద్ ఎంఎల్‌ఏ పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోమవారం రాత్రి హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఉన్న ఓ టీవీ చానెల్ డిబేట్ ప్రోగ్రాంలో పాల్గొని బయటకు వచ్చినప్పుడు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టుగా తెలుస్తోంది. ఆదివారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన సమీక్షా సమావేశంలో జరిగిన ఘటనపై ఆయనపై మూడు కేసులు నమోదు అయ్యాయి. కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సత్తు మల్లేశం, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పీఏ కత్తురోజు వినోద్ అలియాస్ గిరి ఇచ్చిన ఫిర్యాదుల మేరకు పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు.

ఈ నేపథ్యంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కూడా శాసనసభ స్పీకర్ ప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ వన్ టౌన్ కు చేరుకున్న డాక్టర్ సంజయ్ కుమార్ పోలీసులకు వాంగ్మూలం కూడా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన కౌశిక్ రెడ్డి తీరుపై ఘాటుగా స్పందించారు. అయితే ఎవరూ ఊహించని విధంగా కరీంనగర్ పోలీసులు కౌశిక్ రెడ్డిని అదుపులోకి తీసుకునేందుకు ప్రత్యేకంగా హైదరాబాద్ వెళ్లింది. రాత్రి ఆయనను అదుపులోకి తీసుకుని కరీంనగర్ కు తరలిస్తున్నట్టుగా తెలుస్తోంది.

## వేడెక్కుతున్న ఢిల్లీ ఎన్నికల ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)

వారి జీవితంలో ఓ భాగంగా భావిస్తారని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆప్ కట్టుబడి ఉందని అన్నారు. బిజెపి పేదలకు వ్యతిరేకి అని, మురికివాడలకు వ్యతిరేకి అని దుయ్యబట్టారు. అతిషికి పోటీగా బిజెపి నుండి రమేష్ బిదూరి, కాంగ్రెస్ నుండి మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లంబాలు బరిలోకి దిగుతున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈక్రమంలోనే దిల్లీఎన్నికల ప్రచారం కోసం క్రౌడ్ ఫండింగ్ ప్రారంభించారు. దీనికి మంచి స్పందన లభించింది. ఒక్క రోజులోనే రూ.19.26 లక్షల ఆన్‌లైన్ విరాళాలు అందాయి. కాల్‌కాజీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఆతిశీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఈ క్రౌడ్ ఫండింగ్‌ను ప్రారంభించారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు తనకు రూ.40లక్షలు కావాలని, అంత డబ్బు తన వద్ద లేనందున విరాళాలు ఇవ్వాలని ఆమె ప్రజలను కోరారు. ఇందుకోసం ఓ ఆన్‌లైన్ లింక్‌ను విడుదల చేశారు. అందులో ఇప్పటివరకు 443 మంది దాతలు రూ.19.26లక్షలు విరాళంగా అందించారు. 70 శాసనసభ స్థానాలున్న దిల్లీలో ఫిబ్రవరి 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. గత రెండు పర్యాయాలు విజయం సాధించిన ఆమ్ ఆద్మీ పార్టీ ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని ఉత్సాహంగా ఉంది. అటు ఆప్‌ను అడ్డుకొని అధికారంలోకి రావాలని భాజపా వ్యూహాలు రచిస్తోంది. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి పక్షాలైన కాంగ్రెస్, ఆప్ విడివిడిగానే పోటీ చేస్తుండటం గమనార్హం.

## యూపీకి కాసులు కురిపించనున్న కుంభమేళా

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగనుంది. ఈ మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్ సర్కారును ఆర్థికంగా ఎంతో బలోపేతం చేయనుంది. ఈ 45 రోజుల మహా కుంభమేళా నిర్వహణ కోసం యూపీ సర్కారు రూ.7 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. అయితే మహా కుంభమేళాకు రూ.7 వేల కోట్లు ఖర్చు చేస్తే.. యూపీకి ఆదాయం రూపంలో దాదాపు రూ.2 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉన్నదని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ భక్తులు 45 కోట్ల మంది రాకపోయినా 40 కోట్ల మందే వచ్చినా.. ఒక్కో భక్తుడు రూ.5 వేల చొప్పున ఖర్చు చేసినా రాష్ట్రానికి రూ.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉన్నదని వారు చెబుతున్నారు. ఇక భక్తులు రూ.10 వేల చొప్పున ఖర్చు చేస్తే మొత్తం రూ.4 లక్షల కోట్ల ఆదాయం సమకూరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని తెలిపారు. కాగా 2019లో జరిగిన అర్థ కుంభమేళా ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరినట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ చెప్పారు. ఆ కుంభమేళాకు 24 కోట్ల మంది భక్తులు వచ్చారు. ఐదేళ్ల క్రితం 24 కోట్ల మంది భక్తులు వస్తేనే రూ.1.2 లక్షల కోట్ల ఆదాయం వచ్చినప్పుడు.. ఈసారి 40 కోట్ల మంది కంటే ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రూ.2 లక్షల కోట్ల ఆదాయం రావడం అసాధ్యమేమీ కాదని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు.

## తెలుగు ప్రజలకు సీఎంల శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. 'పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపుతూ, కొత్త కాంతులు పంచే భోగి మంటలు... ప్రజా పాలన తెచ్చిన మంచి మార్పులతో ప్రతి ఇంటా భోగభాగ్యాలు వెల్లివిరియాలని' ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తూ అధికారిక ఖాతాలో ట్వీట్ చేశారు.

## రోడ్డు భద్రత గురించి తెలుసుకోండి

**వాహనదారులకు మంత్రి సీతక్క హెచ్చరిక**

**ఆసిఫాబాద్,జనవరి13(వార్త వేదిక సూర్య):** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రత మాసాత్సవాల్లో స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాహనదారలు రోడ్డు భద్రత గురించి తెలుసుకోవాలి అన్నారు. బీర్లకు, బార్లలో ఖర్చు చేస్తున్నారు.. కానీ ప్రాణానికి రక్షణనిచ్చే హెల్మెట్ కోసం మాత్రం ఖర్చు చేయడం లేదని వాపోయారు. జిల్లాలో గత ఏడాదిలో 213 మంది చనిపోయారు.. మనతో పాటు మనల్ని నమ్ముకున్న వాళ్లు ఉంటారు.. అందుకే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరు పాటించాలని మంత్రి సీతక్క తెలిపారు. ఇక, వాహనాలు ఎక్కి డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించరాదు.. సెల్ ఫోన్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేయరాదు అని సీతక్క సూచించారు. అలాగే, ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని వెల్లడించింది. శిరస్త్రం లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, మితిమీరి వేగంతో వెళ్లరాదు అని పేర్కొన్నారు.



సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్లో సంక్రాంతి సంబరాలను జరుపుకునేందుకు నూజివీడుకు నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు పంబాల రాజు, విజయ్ రెడ్డి లు పాల్గొన్నారు. డు.. డు.. బసవన్నతో భోగి పండుగ జరుపుకున్నారు.

- గండిపేట్, (వార్త వేదిక సూర్య)

# తెలంగాణ ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు



**సికింద్రాబాద్ వార్త వేదిక సూర్య (జనవరి 13):** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు కంటోన్మెంట్ ప్రజలందరికీ స్థానిక శాసనసభ్యులు శ్రీగణేష్ భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరి కుటుంబంలో ఎల్లప్పుడూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. అలాగే మీరు అనుకున్న విజయాలను సాధించాలని అన్నారు.





## బాల్ బ్యాడ్మింటన్ క్రీడల టోర్నమెంట్లో
# రెండవ బహుమతి సాధించిన అందె లక్ష్మణ్ రావు

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** తెలంగాణ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడల టోర్నమెంట్లో మణికొండ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు సత్తా చాటడం అభినందనీయమని ముఖ్య సలహాదారుడు అందె లక్ష్మణ్రావు అన్నారు. స్వామి వివేకానంద 162 జయంతి సందర్భంగా ఆదివారం లైట్ అండ్ లైఫ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా గట్టుప్పల్ జెడ్పీహెచ్ స్కూల్ ఆవరణలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడల టోర్నమెంట్లో 16 జట్లు పాల్గొనగా, న్యాయ నిర్ణేతలుగా తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మెంటన్ ప్రధాన కార్యదర్శి రమణ, వీరభద్ర రావు, కర్నాటి వెంకటేశ్, దోర్నాల వినయ్ కుమార్, భీమగాని సుభాష్, కొంగరి మల్లికార్జున్, ఇడం విజయ్ కుమార్, నెలాంటి రాజుల నిర్ణయం మేరకు మొదటి స్థానం కరీంనగర్ బాల్ బ్యాడ్మింటన్ కైవసం చేసుకున్నట్లు తెలిపారు. మణికొండ బాల్ బ్యాడ్మింటన్ ద్వితీయ స్థానం కైవసం చేసుకునీ రూ.5116 ప్రైజ్ మనీ పొందినట్లు ప్రకటించారు. మూడవ స్థానంలో బీహెచ్ఈఎల్ బాల్ బ్యాడ్మింటన్ కైవసం చేసుకుని రూ.3116 ప్రైజ్ మనీ పొందగా మొత్తం టోర్నమెంట్లో అత్యుత్తమ క్రీడాకారునిగా మణికొండ బాల్ బ్యాడ్మింటన్ నుంచి గోపి సాధించడంతో అతన్ని అందె లక్ష్మణ్ రావు అభినందించారు. ఐకమత్యంతో కెప్టెన్ శ్రీనివాసరావు, జట్టు సభ్యులు రమేష్, గోపి, ప్రశాంత్, నవీన్, హసీం, సీతారామరాజు, హరినాధ్ రెడ్డి, రామ్ రెడ్డి, శశిధర్ లు పని చేసి జట్టు గెలుపులో కీలకంగా వ్యవహరించారన్నారు. మున్ముందు ఇంకా ఎన్నో ఘన విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

# ఎత్బార్పల్లి హనుమాన్ దేవాలయంలో ఘనంగా అయ్యప్ప మండల మహా పడిపూజ

**భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలదారుల ం ఇరుముడి పూజ మహోత్సవం**

**శబరిమలై యాత్రకు బయలుదేరిన స్వాములకు**

**వీడ్కోలు పలికిన స్వాములు గ్రామస్తులు, తల్లిదండ్రులు**

**మొయినాబాద్ జనవరి 13 (వార్తా వేదిక సూర్య):** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరిపై ఉండాలని సుఖ సంతోషంగా ఉండాలని ఎత్ బార్ పల్లి గ్రామ హనుమాన్ దేవాలయ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మండల మహా పడిపూజ కార్యక్రమాన్ని కృష్ణ గురు స్వామి, వీరభద్ర గురు స్వామి, భాస్కర్ రెడ్డి గురు ఆధ్వర్యంలో అన్నదాన ప్రభు సంజీవ రెడ్డి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎత్బార్పల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ మేకగూడెం బిక్షపతి మాట్లాడుతూ శబరిమలై యాత్రకు వెళ్తుతున్న స్వాములు సురక్షితంగా తిరిగి రావాలని అన్నారు ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత లభిస్తుందని అందరిలో ఆధ్యాత్మిక చింతన పెరగాలని అన్నారు సోమవారం ఎత్ బార్ పల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయ అయ్యప్ప స్వామి



సన్నిధానం నుంచి అయ్యప్ప దీక్ష పూర్తి చేసుకొని శబరిమలై యాత్రకు వెళ్లిన స్వాములకు గ్రామస్తులు స్వాముల తల్లిదండ్రులు వీడ్కోలు పలికారు. స్వాములు యాత్రను ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకుని రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, వెంకటేష్ గౌడ్ గురు స్వామి,జి.మహేందర్ గురు స్వామి మేకగుడే



శ్రీనివాస్ స్వామి, మేకగూడెం రమేష్ స్వామి, మురల్లి స్వామి, వి.మహేందర్ స్వామి, బి మహేందర్ స్వామి,నాగ మల్లేష్ స్వామి, మణికంఠ స్వామి, గ్రామ నాయకులు అర్జున్ గౌడ్, అనిల్ ముదిరాజ్, చాకలి అనిల్, వి టీలు, బి ప్రభాకర్,బి శివ కుమార్, సన్నిధానం స్వాములు గ్రామస్తులు తల్లిదండ్రులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** ఖానాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ తరపున సమస్యల పరిష్కారానికి పోరాటం కొనసాగిస్తామని అధ్యక్షులు పెద్దపులి శంకర్ మాదిగ అన్నారు. ఖానాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని గండిపేట్ మండల్ ఇంచార్జ్ పొట్లగారి గణేష్, జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామానికి చెందిన పెద్దపులి శంకర్ మాదిగను అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.కమిటీలో అధికార ప్రతినిధి ఎర్రోళ్ల ప్రకాష్ మాదిగ, ఉపాధ్యక్షులు డప్పు రవీందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి రామేశ్వరం పోచయ్య అలియాస్ రాజేష్ మాదిగ, కార్యదర్శి గడ్డం రాజు మాదిగ, కోశాధికారి లింగంపల్లి ఆనంద్ మాదిగ, ప్రచార కార్యదర్శి కొండకల్ల కృష్ణ మాదిగ, కార్యవర్గ సభ్యులు చిట్కరి యాదయ్య, రామేశ్వరం నర్సింగరావు, డప్పు కృష్ణ మాదిగ, హిమాయత్ నగర్ సుమన్ మాదిగలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ



సర్పంచ్ రామేశ్వరం నరసింహ మాదిగ, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపల్లి కృష్ణ అలియాస్ కిషన్ మాదిగ,



సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు చిలుకూరి గోపాల్ మాదిగ, హిమాయత్ నగర్ బిక్షపతి మాదిగ, డప్పు రాకేష్ మాదిగ, రామేశ్వరం శ్రీనివాస్, రామేశ్వరం దేవదాసు మాదిగ, లింగంపల్లి దేవదాసు మాదిగ, మాజీ ప్రెసిడెంట్ రామేశ్వరం శ్రీనివాస్ మాదిగ, మాదిగ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







# ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మణికొండ మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** సంక్రాంతి సంబరాలు మన సంస్కృతి, సంప్రదాయాలను వ్యక్తీకరిస్తాయని మణికొండ మున్సిపాలిటీ చైర్మెన్ కస్తూరి నరేందర్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మణికొండ మున్సిపాలిటీ 11 వ వార్డు నెమలినగర్లో కౌన్సిలర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి వేడుకల్లో పాల్గొనడం, ముగ్గుల పోటీలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొంటారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్లు మీనా ముత్యాలు, జ్యోతి మల్లేష్, శ్వేతా కిరణ్ కుమార్, లావణ్య నరేష్, ఇతర నాయకులు కాలనీ వాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి: లింగంగౌడ్

**సికింద్రాబాద్ వార్త వేదిక సూర్య (జనవరి 13):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బీసీ డిక్లరేషన్ పేరుతో కామారెడ్డిలో పెద్ద ఎత్తున బీసీల సభ నిర్వహించి బీసీలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని చెప్పి వాగ్దానాలు ఇచ్చిందని వెంటనే సంక్రాంతి కానుకగా బీసీ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ బీసీల కులాల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి బీసీ కుటుంబానికి ఎలాంటి పూచీకత్తు లేకుండా 5 లక్షల రుణం మంజూరు చేయాలని అంతేకాకుండా ప్రభుత్వం సివిల్ కన్స్ట్రక్షన్స్ మెయింటెనెన్స్ కాంట్రాక్టర్లు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొన్నారు.



## టిటిడి ఆధ్వర్యంలో గోపూజ మహోత్సవం

**హైదరాబాద్, జనవరి 13, (వార్తా వేదిక సూర్య):** తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మన గుడి కార్యక్రమాలలో భాగంగా కనుమ పండుగ సందర్భంగా






బుధవారం ఉదయం 9 గంటలకు గోపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందనీ తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ గూడూరు హరినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా శివపురి కాలనీ శ్రీ కాశీ విశ్వనాథ క్షేత్ర సముదాయంలో గోపూజా మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ గోపూజ కార్యక్రమంలో పాల్గొని సకల దేవతల పుణ్యఫలాన్ని పొందాలని భక్తులను కోరారు ఈ కార్యక్రమంలో టిటిడి హిందూ ధర్మ ప్రచార మండలి సభ్యులు టి సురేందర్, హనుమాన్ నగర్ కాలనీవాసులు డాక్టర్ జాల సత్యనారాయణ, ఆలయ మేనేజర్ శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరులో ఘనంగా అంగరంగ వైభవంగా గోదా కళ్యాణం

**చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ స్వామి**

**మొయినాబాద్ జనవరి 13 (వార్తా వేదిక సూర్య):** చిలుకూరు బాలాజీ దేవాలయంలో ధనుర్మాస ఉత్సవ భాగంలో ఆఖరి రోజు అంటే 29వ రోజు భోగి పండుగ సందర్భంగా గోదాదేవి అనుసంధానం చేసిన చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సి.ఎస్ రంగరాజన్ స్వామి ఆయన మాట్లాడుతూ ధనుర్మాస వ్రతానికి చివరిగా రంగనాథ స్వామియే స్వయంగా బోధ అమ్మవారిని





వరించి నట్టుగా గోదా కళ్యాణాన్ని ఒక ప్రాముఖ్యతగా భావించి ప్రతి సంవత్సరం చిలుకూరు బాలాజీ దేవాలయంలో మరి ఇతర వైశ్య దేవాలయాల్లో జరిగేటట్టుగా బోధ కళ్యాణాన్ని అద్దాల మహల్లో వైభవంగా జరిగింది సోమవారం ఉదయం జరిగినటువంటి ఆరాధన అనంతరం రెండవ ఆరాధన 10 గంటలో సమయంలో ముగించుకుని స్వామివారిని దేవేరులని గోధ అమ్మవారిని శ్రీకృష్ణ పరమాత్మ రూపాన్ని ప్రతిష్ఠించి వైభవంగా భక్తుల సమక్షంలో నామ సంకేతనంతో గోదా కల్యాణాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది రంగాచార్యులు స్వామి ఆయన ఆధ్వర్యంలో గోదా కళ్యాణం వైభవంగా జరిగాయి స్వామివారి దివ్యమైన ఆశీర్వాదం భక్తులందరికీ లభించేటట్టుగా స్వామి వారిని ప్రార్థించడం జరిగింది ఈ కళ్యాణ మహోత్సవంలో ప్రధాన అర్చకులు గోపాలకృష్ణ , రంగాచార్యులు, ప్రియ శిష్యుడు పవన్ కుమార్ భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆయుష్ శాఖ ద్వారా యోగ క్లాసులు

**ధంతాలపల్లి, వార్తా వేదిక సూర్య, జనవరి:13:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామములో కొద్ది రోజుల క్రితం పార్ట్ టైం అండ్ కాంట్రాక్ట్ బేస్ ద్వారా ఆయుర్వేదిక్ హాస్పటల్ సెంటర్స్ లో యోగ ఇన్స్ట్రక్టర్స్ ని తీసుకోవడం జరిగింది. పతి యోగాశాలలో ప్రతిరోజు గంటక్లాసులు జరిగేలా ఆయుష్ శాఖ వీళ్ళని నియమించింది



దేశ నలుమూలలయోగపై అవగాహన కోసం యోగ ఇన్స్ట్రక్టర్లు చాలా కష్టపడుతున్నారు. పెద్ద ముప్పారం యోగ శిక్షకుడు అనిల్ గ్రామ ప్రజలు యోగా తరగతులు వినయోగించుకోవాలని కోరడము జరిగింది.

# మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

**- గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**



**యాదాద్రి భువనగిరి బ్యూరో,జనవరి 13 (వార్త వేదిక సూర్య):**
అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేసి మహిళలపై జరుగుతున్న దాడులను ఆపాలని డివై ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమ వారం బోనగిరి పట్టణ కేంద్రంలోని హనుమాన్ వాడలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ బహుమతుల ప్రధానోత్సవ సభలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన నిర్భయ, దిశా చట్టాలను పకడ్బందీగా అమలు అయ్యే విధంగా చూడాలని గంటలో నిమిషానికి 12 మంది మహిళల మీద దాడులు దౌర్జ న్యాలు వేధింపులు జరుగుతున్న అనేకమంది గృహింసకు లోనవుతున్న బయటికి రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ప్రభుత్వ పథకాలు మారుతున్న మహిళలపై జరుగుతున్న హింస దాడులు ఆగడం లేదని వారు అన్నారు. పేరుకే ప్రభుత్వాలు చట్టాలు చేస్తున్నాయి తప్ప వాటి అమలు విషయంలో చిన్నచూపుతో ఉన్నారని వారు అన్నారు. పాలక ప్రభుత్వాలు మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కమిటీ కో కన్వీనర్ కొలు పుల సహన మాట్లాడుతూ ప్రతి మహిళ, విద్యార్థులు రాజ్యాంగ పరంగా మహిళలకు ఉన్న హక్కులను, చట్టాలను తెలుసుకోవా లన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు ఇతర విషయాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుతోపాటు స్వీయ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలన్నారు . పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. ప్రజా ఉద్యమాలలో పాల్గొనాలని కోరారు. వీరితోపాటు ప్రజాసంఘాల పట్టణ నాయకులు బర్ల వెంకటేశం, డివైఎఫ్ఐ మాజీ జిల్లా కమిటీ సభ్యులు ఆరే విజయ్, నాయకులు అజయ్, నిర్వాహకులు కొలుపుల శ్రీనిజ, నిఖిలేశ్వర్, నాగేశ్వరీ, సింధూజ మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులపై అనుచిత వాక్యలు చేస్తే ఊరుకోం : రేగు రమేష్



**మోటకొండూరు (వార్తా వేధిక సూర్య):**
బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి చేసినటువంటి అనీచ్చిత అసభ్యకర వాక్యలకు నిరసనగా యువజన కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేయడం జరిగింది. దాన్ని నిరసిస్తూ మోటకొండూరు మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగ రమేష్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పై కంచర్ల రామకృష్ణారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను కండించారు. ఈ సందర్భంగా వారు మాత్కడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పదేపదే అసభ్య పదజాలాలు వాడుతూ అనుచిత వ్యాఖ్యలు చేయడాని తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే టిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక చిల్లర రాజకీయాలు చేసే నాయ కులు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మరియు అదేవిధంగా నిన్న గుట్ట మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కరె వెంక టయ్య చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులను పదే పదే అనుచత అసభ్యకరమైనటువంటి వాక్యాలను తక్షణమే బేష షరతుగా వెనక్కి తీసుకోవలని మీరు కూడా బాధ్యత గల పదవులు ఒక సర్పంచి జడ్పిటిసి చేయడం జరిగింది, మీరు కూడా గౌరవ పధమైనా ఒదలో ఉన్నారు సమాజానికి మీరు ఏం మెసేజ్ ఇస్తున్నారు నోరు ఉంది కదా అని ఇష్టానుసారంగా మాట్లాడితే ఖబర్దార్ అని కాంగ్రెస్ పార్టీ,యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ,నాయకులకు క్షమాపణ చెప్పాలని తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవ దళ్ ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు భూమాండ్ల బంగారి మరియు యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎరుకల గణేష్, బుగ్గ పవన్,సందపెల్లి శ్రీనాథ్ భూమాండ్ల శేఖర్, ఎన్ ఎస్ యు ఐ టౌన్ అధ్యక్షుడు ఇప్ప మహేష్, బుగ్గ మహేందర్, బల్ద మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నైలో జరిగే క్రికెట్ టోర్నమెంట్‌కు ఎన్నికైన సాయిరాంకు
# ఆర్థిక సహాయం చేసిన స్పూర్తి కాలేజ్ చైర్మన్ రాపర్తిసురేష్

**సంస్థాన్ నారాయణపురం, (వార్త వేదిక సూర్య):**
మండలలోని వెంకం భాయ్ తండాకు చెందిన కొర్ర సాయిరాం క్రికెట్ సౌత్ జోన్ చైన్నైకి నిమితులైన సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ యువకుడిని సన్మానించి అనంతరం ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి యువకులు క్రీడల పై దృష్టి సారించి వెలుగులోకి రావాలని కోరారు, ఎంతోమంది క్రీడాకారులు వారి ప్రతిభను బయటికి తీసుకురావాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వివేకానంద యువకేంద్రం అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్,నీళ్ల లింగస్వామి, సురపల్లి వెంకటేష్,నీల్ల శ్రీధర్, దోర్నాల శ్రీను, రాసాల యాదయ్య, పాలకుర్ల యాదయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు లారీ బిక్షం, కార్యదర్శి ఎడ్ల సత్తయ్య, రాసాల వెంకటేష్,పాశం రాములు,తండా వెంకటేష్,విరమల్ల వెంకటేష్, ఉప్పల శ్రీను, బుగ్గ రాములు, దూసరి శ్రీను, పేరా రమేష్, చిలివేరు శంకర్, నీళ్ల నాగరాజు,రాపర్తి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.











## మత్స్యాద్రి ఆలయంలో శ్రీ గోదారంగనాథ స్వామి కళ్యాణంలో పాల్గొన్న వాకిటి

**వలిగొండ, జనవరి 13 (వార్త వేదిక సూర్య):**
వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొలువైన శ్రీ మత్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛరణాలతో వైభవంగా నిర్వహించగా యాదాద్రి భువనగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి రెడ్డి నరేష్ రెడ్డి, డైరెక్టర్ ఈథాప రాములు కార్యనిర్వహణ అధికారి సల్వాది మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన గంగుల

**రామన్నపేట, జనవరి 13 (వార్త వేదిక సూర్య):**



రామన్నపేట మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగను అందరూ ఆనందంగా జరుపు కోవాలని ఆకాంక్షించారు. మండలంలోని ఉన్న రైతులు నిరుపేదలు వ్యవసాయ కూలీ కుటుం బాల్లో ఈ పండుగ కొత్త వెలుగులు తెలుస్తుందన్నారు. ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారందరికీ చేరాలనేది మన ఎమ్మెల్యే వేముల వీరేశం సంకల్పం అని పేర్కొన్నారు. స్వేచ్ఛ సౌభాగ్యాలతో ప్రజలందరూ సంతోషంగా తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబరాలు జరుపుకోవాలని కోరారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆత్మకూర్( ఏం) జనవరి 14 (వార్త వేదిక సూర్య):**
పల్లేర్ల గ్రామంలో ఆలేర్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పర్యవేక్షణలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా ఎంపిటిసి సోలిపురం మల్లారెడ్డి సింగల్ విండో తండ నరసింహ గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామా



నల్లారెడ్డి వార్డు మెంబర్ సోలిపురం నరసింహారెడ్డి ఇందిరమ్మ కమిటీ మెంబర్ వస్తుపుల ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నబోయిన రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు మంటి పెల్లి సూరయ్య లోడి మచ్చ గిరి సాయిని అశోక్ అంబోజు స్వామి యూత్ కాంగ్రెస్ నాయకులు అచ్చిరెడ్డి లోడి నరేష్ మేడి స్వామి గుండెబోయిన నవీన్ లోడి రాజు ఎస్కే జావిద్ వస్పరి కిరణ్ కన్నబోయిన మచ్చ గిరి వస్తుపుల నవీన్ యూత్ కాంగ్రెస్ NSUI నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియాలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఘన సన్మానం

**భూదాన్ పోచంపల్లి జనవరి 13(వార్త వేదిక సూర్య):**
భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డిని ఆస్ట్రేలియాలో తెలంగాణ అసోసి యేషన్ ఆస్ట్రేలియా క్వీన్ ల్యాండ్‌లో ప్రతినిధులు సోమవారం చేనేత శాలువాతోఘన సన్మానం చేసి బొకేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అసోసియేషన్



ఆస్ట్రేలియా క్వీన్స్ ల్యాండ్ ఉపాధ్యక్షులు గుర్రం మాధవరెడ్డి, కార్యదర్శి దయాకర్ బచ్చు ఆధ్వర్యంలో పలువు రు ప్రతినిధులు పాల్గొన్నారు.








## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో,జనవరి 13 (వార్త వేదిక సూర్య):** స్థానిక బహర్ పేటలో సంధ్య హాస్పిటల్-బయో మెల్ ప్రైవేట్ లిమిటెడ్-రాయల్ డైయాగ్నోస్టిక్స్ వారి సంయుక్త ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఉచిత దంత సాధారణ వైద్య శిబిరాన్ని కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరపాక నరసింహ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ డా.సాయి కిరణ్, డా.సుధీర్ రెడ్డి గార్లు సమాజానికి తమవంతు సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకోవడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా సూర్య యూత్ సభ్యులను అభినందించారు. కార్యక్రమము లో సుమారు 100 మంది రోగులను పరీక్షించి ఉచిత మందులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమములో సంధ్య హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కర్తాల శ్రీనివాస్,బయోమెల్ ఎం డి సిద్దులు,రాయల్ డైయాగ్నోస్టిక్స్ షఫీ,రాకేష్,సంధ్య హాస్పిటల్ సిబ్బంది,బస్తి పెద్దలు,సూర్యయూత్ సభ్యులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయాన్ని అందజేసిన మాజీ సర్పంచ్

**తుర్కపల్లి జనవరి 13 (వార్త వేదిక సూర్య):**
తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన ఎరుకల పెంటమ్మ మరణించడంతో వారి కుటుంబానికి గ్రామ మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు 5



వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు .ఈ కార్యక్రమంలో వెంకటేశం ఎరుకల ఇస్తారి, ఎరుకల కళమ్మ ,ఎరుకల రాజు ,నర్సింలు, బాలరాజు, తూము సత్యం, పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**వలిగొండ, జనవరి 13 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం



ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెర వేర్చాలని ఉద్యమకారుల ఫోరం వలిగొండ మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీ ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలని, నెలకు 25 వేల పింఛన్ తో పాటు 250 గజాల ఇంటి స్థలం ఇందిరమ్మ ఇండ్లలో 10 శాతం ఉద్యమకారులకు ఉద్యమ కళాకారులకు కేటాయించాలని, అమరవీరుల కుటుంబాల అన్నింటినీ ఆదుకోవాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ సాధకుల గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## గీతా కార్మికుడికి రూ.50వేల ఆర్థిక సాయం

**భూదాన్ పోచంపల్లి జనవరి 13, (వార్త వేదిక సూర్య):** మున్సిపల్ పరిధిలోని ముక్తా పూర్‌లో ఇట్ట మోని బాలరాజు ఇటీవల ప్రమాదవశాత్తున తాటి చెట్టు పై నుండి కింద పడి రెండు కాళ్లు నడుములకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక నాయకులు విరాళాలు సేకరించి 50,000వేల రూపాయలు ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు . ఈ కార్యక్రమంలో నాయకులు బండారు ప్రకాష్ రెడ్డి, సన్న నరసింహ యాదవ్,ఇట్ట మోని



నరేందర్ , బండారు శేఖర్ రెడ్డి, సప్పిడి చంద్రశేఖర్ రెడ్డి , కొండమడుగు ఎల్ల స్వామి , సన్న బాల మల్లేష్ , శ్రీరామ్ పాండు, పుట్టపాక వెంకటేష్ గౌడ్ , ఇట్ట మోని నరసింహ గుండ్ల నవీన్ గౌడ్ , మునుకుంట్ల లక్ష్మణ్ గౌడ్,ఇట్ట మోని మహేష్ , సిద్దగోని మహేష్ గౌడ్, గోదాసు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# గుండాల యాదవ సంఘానికి డోలు అందించిన పొడిశెట్టి లక్ష్మీ వెంకన్న దంపతులు

**గుండాల జనవరి 13(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలానికి చెందిన యాదవ సంఘ సోదరులకు సంక్రాంతి సందర్భంగా మండల కేంద్రానికి సంబంధించిన నాయకులు గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షుడు పొడిశెట్టి వెంకన్న దంపతులు యాదవ సోదరులకు డోలన అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ సోదరులు సుఖ సంతోషాలతో ఆనందాలతో దైవ పూజలు చేసుకోవాలని సుఖ సంతోషాలతో ఉండాలని వారికి కులదైవం దివ్య ఆశీస్సులు ఎల్ల వేళలా ఉండి చేపట్టిన పనుంది సకాలంలో పూర్తి చేసుకోవాలని కోరుకున్నది తెలిపారు ఈ సందర్భంగా గుండాల మండల కేంద్రంలో యాదవ సంఘం సభ్యులకు బహుకరించిన పొడి శెట్టి వెంకన్న లక్ష్మి ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్ద గొల్ల శ్రీ మాదిరబోయిన శ్రీనివాస్ సార్ గొల్ల దేవనబోయిన యాదగిరి కుల పెద్దలు మాత్రమే వచ్చిన మల్లయ్య నరసయ్య నాగమల్లు బర్రె యాదయ్య మేకల శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ నాయకులు పొడిశెట్టి వెంకన్న టౌన్ అధ్యక్షులు అన్నపర్తి యాదగిరి వనపర్తి భాస్కర్ మైస రమేష్ మొగిలయ్య ఉపేందర్ నల్ల నరసయ్య దుర్గయ్య శ్రీనివాస్ మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా గోదాదేవి రంగనాయకుల స్వామి కళ్యాణం

**భూదాన్ పోచంపల్లి జనవరి 13, (వార్త వేదిక సూర్య):**
మండలంలోని కనుముకుల గ్రామం శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో గోదాదేవి రంగనాయకుల స్వామి కళ్యాణం సోమవారం వైభవంగా జరిగింది . ఆలయ అర్చకులు చిలుక మారి వంశీకృష్ణాచార్యులు ఆధ్వర్యంలో వేద మంత్రో చరణాలతో స్వామివారి కళ్యాణ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

భోగి పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్లు మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కోట పుష్పలత మల్లారెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ ,మాజీ సర్పంచ్ లు కోట అంజిరెడ్డి, చుక్కలత శంకర్ , మాజీ ఉప సర్పంచ్ పాక నరసింహ , నాయకులు పాక చంద్రయ్య, ఆర్ అండ్ బి డిఈ కృష్ణారెడ్డి, శోభ, బోళ్ల సత్తయ్య, కళావతి , రంగమదు, నూకల లింగస్వామి రాజేష్ తదితరులు పాల్గొన్నారు .





## ఫిబ్రవరి 2 నుంచి 4 వరకు జరిగే శ్రీ మార్కండేయ జాతరకు ఆహ్వానిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులు

**సంస్థాన్ నారాయణపురం వార్తావేదిక సూర్య జనవరి 13**
మండల కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర దేవాలయల 26వ వార్షికోత్సవ సందర్భంగా గుడిమాల్కపూర్ మాజీ ఎంపీటీసీ శ్రీ శ్రీ శివరాత్రి కవిత విద్యాసాగర్ టిఆర్ఎస్ నాయకులుగారిని కలిసి ఆహ్వానించిన మార్కండేశ్వర దేవస్థాన కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి మార్కండేయ దేవాలయ ఉపాధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య, కోశాధికారి ఏలె నరసింహ, చిలుకూరి శ్రీనివాస్, గంజి రాములు తదితరులు పాల్గొన్నారు.






## ముగ్గుల పోటీల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** సంక్రాంతి ఉత్సవాలు మహిళల ముగ్గుల పోటీల్లో పాల్గొ నడం సంతోషంగా ఉందని రాజేంద్రనగర్ నియోజక వర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ అన్నారు.గ్రేటర్ హైదరాబాద్ మహిళా జాంద్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల ముగ్గుల పోటీలను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పద్మశాలిపురం కాటేదాన్‌లో నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో దాదాపుగా 52 మంది పాల్గొన్నారు. ఉత్తీర్ణులకు బహుమతులు ప్రదానం చేశారు.ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, ప్రేమ్ దాస్ గౌడ్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ గౌడ్,తెల్లాపూర్ కార్పొరేటర్ పావని, కాశి గారి యాదగిరి నేత,మస్నా వెంకటేష్ నేత,గంజి వెంకటేష్ నేత,కౌన్సిలర్ లక్ష్మి నారాయణ నేత,ఆర్గనైజర్లు పోట్ల రామస్వామి,బుగిడి అనూప్,కమర్తి ఎల్లప్ప,విభూతి శ్రీనివాస్,గడిగె మంజుల,విభూతి రేవతి,కమర్తి భారతి, లక్ష్మి,స్వప్న,బాల కృష్ణ,కిషోర్,లింగప్ప,శ్రీధర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి అరెస్ట్ కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనం: మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్



**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనమని మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ అన్నారు. అకారణంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్టు చేశారని ఆయన వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలన చేతగాక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ప్రశ్నించే గొంతును నొక్కడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని అన్నారు. ఇలాంటి అరెస్టులతో బీఆర్ ఎస్ పార్టీని అడ్డుకోవడం ఎవరి తరం కాదని, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పాలనను ఎండగడతామని హెచ్చరించారు.



## సంక్రాంతి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది: సోమ శ్రీనివాస్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :**
సంక్రాంతి ఉత్సవాలలో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందని సోమ శ్రీనివాస్ అన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ లోని శ్రీ మేధ హై స్కూల్ ఆవరణలో భోగి మంటలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సోమ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ మాట్లాడుతూ.. యువత చిన్నతనం నుంచే ఆదర్శంగా తీసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో వెంకట్ రమణ, జగన్, శ్రీనివాస్ రెడ్డి, కాళిదాస్, కిషోర్ కుమార్, సురేష్, సోమ సందీప్, రవి ముదిరాజ్, ఓరగంటి మల్లేష్, శేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## సంక్రాంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** సంక్రాంతి ఉత్సవాలను పురస్కరించు కొని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఎస్.వెంక టేష్ వేడుకల్లో పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున భోగి మంటలు వేసి మైలార్ దేవ్ పల్లి డివిజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ భోగి పండుగ ప్రజల జీవితంలో బాధలు దహ నమై ప్రజలందరి జీవితంలో వెలుగులు నింపాలని కోరుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్ వెంకటయ్య ముదిరాజ్, మహేష్ ముది రాజ్, రమేష్ ముదిరాజ్, రాయుడు, అంగన్ బాల్కె అశోక్ కుమార్, యాదగిరి, నరేష్ ముదిరాజ్, శ్రీను ముదిరాజ్, పద్మ, రాజేశ్వరి, బీఆర్ఎస్ మహిళ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

### మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ జనవరి 13 న్యూస్ (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రజలకు, నల్గొండ జిల్లా ప్రజలకు మరియు దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో మకర సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని కోరుకున్నారు. మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమన్నారు.ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపాలని,నూతన వెలుగులు, సరి కొత్త విజయాలు కలగాలని, ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలన్నారు.

## ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు : కేతావత్ బీల్యా నాయక్



**దేవరకొండ జనవరి 13, (వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర ప్రజలకు, మరియు దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో మకర సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని కోరుకున్నారు. మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమన్నారు.ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపాలని, నూతన వెలుగులు, సరి కొత్త విజయాలు కలగాలని, ఆకాంక్షించారు.ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలని.బీల్యా నాయక్ తెలియజేశారు.

## ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

### బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడిత్య రమేష్ నాయక్



**దేవరకొండ జనవరి 13, (వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర ప్రజలకు, మరియు దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడిత్య రమేష్ నాయక్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో మకర సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని కోరుకున్నారు. మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమన్నారు.ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపాలని,నూతన వెలుగులు, సరి కొత్త విజయాలు కలగాలని, ఆకాంక్షించారు.ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలని. వడిత్య రమేష్ నాయక్ తెలియజేశారు.

## ప్రజా పక్షం క్యాలెండర్ ఆవిష్కరించిన పిఎసిఎస్ చందంపేట చైర్మన్ పిసిసి సభ్యులు జాల నరసింహారెడ్డి

**దేవరకొండ జనవరి 13, (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ పట్టణంలోని చిత్రియాల కాంగ్రెస్ పార్టీ నాయకులు చందంపేట పిఎసిఎస్ చైర్మన్ & పీసీసీ సభ్యులు జాల నరసింహారెడ్డి ఆయన నివాసంలో ప్రజాపక్షం క్యాలెండర్ ఆష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా



నరసింహారెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు జిల్లా తిలక్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి బందేల తిరుపతయ్య RTI రమేష్ ఇప్ప తిరుపతి రెడ్డి బందెల ఆంజనేయులు మరియు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజాపక్షం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ జనవరి 13, (వార్తా వేదిక సూర్య):**
ప్రజాపక్షం తెలుగు జాతీయ దినపత్రిక 2025 నూతన క్యాలండర్ ను ఆదివారం నాడు ఆవిష్కరిస్తున్న దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,బాబురాం నాయక్,ప్రజాపక్షం నియోజకవర్గ ఇంచార్జ్ దర్శనం విష్ణు, చందంపేట రిపోర్టర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ జనవరి 13 న్యూస్ (వార్తా వేదిక సూర్య):**
భోగి పండుగ సందర్భంగా నేడు దేవరకొండ పట్టణ పరిధిలోని గరుడాద్రి నగర్ సంతోషి మాత రోడ్డు ప్రక్కన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి సందర్శించి,శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారితో కలిసి వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ: ఆలయ అభివృద్ధి, అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం తాను ప్రత్యేక శ్రద్ధ చూపుతానని హామీ ఇచ్చారు.

దేవాలయ ప్రాంగణం పునరుద్ధరణకు ప్రభుత్వ సహాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటానన్నారు, ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసం, ఆలయంతోపాటు ప్రాంతీయ అభివృద్ధి కార్యకలాపాలను ముందుకు తీసుకువెళ్లాలని తన సంకల్పాన్ని ప్రకటించారు.

ఆలయాన్ని కావాల్సిన నిధులు రాష్ట్ర శాసన మండలి చైర్మన్









గుత్తా సుఖేందర్ రెడ్డి మరియు నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి ఆర్ల తో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి కలిసి నిధులు మంజూరు చేయించి ఆలయ నిర్మాణం పూర్తి చేసి రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి చేతుల మీద ప్రారంభోత్సవం చేసుకుందాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ & దేవాలయ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహా,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దొడ్డి అశోక్, కోశాధికారి శిరంధాస్ కృష్ణయ్య,ఉపాధ్యక్షులు దొడ్డి వేంకటేశ్వర్లు,మాజి ఎంపీపీలు జాని యాదవ్,గోవింద్ యాదవ్,మాజి జడ్పీటిసి దేవేందర్ రావు,మండల పార్టీ అధ్యక్షులు బాధ్య నాయక్, కౌన్సిలర్లు వడ్త్యా దేవేందర్ నాయక్, భూదేవి సైదులు,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,పానగంటి మల్లయ్య,ఇమ్మడి భద్రయ్య, కర్నాటి పురుషోత్తం, దొడ్డి సుధాకర్,నక్క వెంకటేష్,శ్రవణ్ కుమార్,యువ నాయకులు బాబు రామ్ నాయక్,పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సమాజ మార్పు కోసం మహిళలు పోరాటాల్లోకి రావాలి : సిపిఎం

**నల్లగొండ టౌన్, జనవరి 13 (వార్తా వేదిక సూర్య):** సమాజ మార్పు కోసం మహిళలు పోరాటాల్లోకి రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హాశం అన్నారు. సోమవారం 11వ వార్డు





కతాల గూడెం కమ్యూనిటీ హాల్ దగ్గర మామిళ్ళగూడెం మాజీ సర్పంచ్ పనస కాశమ్మ -సత్తయ్యల జ్ఞాపకార్థం సిపిఎం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన హాశం మాట్లాడుతూ మహిళలు ఒకప్పుడు వంటింటికే పరిమితమైన వారు నేడు అనేక రంగాలలో ముందు బాగానే ఉంటున్నారని అన్నారు. సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ప్రతి మహిళ ప్రశ్నించిన రోజునే సమాజం పురోగతికి చెందుతుందని అన్నారు. అదేవిధంగా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి సమాజంలో మహిళలు ఎందులో తక్కువ కాదని నిరూపించాల్సిన అవసరం ఉందన్నారు .చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించినప్పుడే మహిళలకు సరైన గౌరవం దక్కుతుందన్నారు. పాలక ప్రభుత్వాలు ఈ రకమైన నిర్ణయాలు చేయాలని వారు



డిమాండ్ చేశారు .ఈ ముగ్గుల పోటీ ద్వారా మహిళల్లో ఉన్న సృజనాత్మకత వెలికితీయడానికి ఉపయోగపడుతుందని వారు అన్నారు.

ఇండ్లు లేని పేదలు అనేకమంది ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల చొప్పున ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీలు కచ్చితంగా అమలు జరపాలని లేనియెడల సిపిఎం పోరాటాలు చేస్తుందని హెచ్చరించారు. ఈ ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి దూదిమెట్ల కళ్యాణి ,రెండవ బహుమతి రేవల్లి కావేరి, మూడవ బహుమతి ముడిగా ఆరాధ్య లు పొందారు. సిపిఎం 11వ వార్డు శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం , పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండెంపల్లి సరోజ, ఉట్కూరు మధుసూదన్ రెడ్డి, గుండాల నరేష్, భూతం అరుణకుమారి, పనస యాదగిరి పనస దేవేందర్ , శాఖ సభ్యులు దండంపల్లి యాదయ్య మారయ్య పామనగుండ్ల రాజు, దండంపల్లి లక్ష్మణ్, పాలకూరి శ్రావణ్ కుమార్, వద్దే ధనమ్మ పామనగుండ్ల కలమ్మ, అంగన్వాడీ టీచర్ రమాదేవి ఆర్ పి మమత అవురేండ్ల కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెరట్‌పల్లిలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు

**నల్లగొండ టౌన్, జనవరి 13 (వార్తా వేదిక సూర్య):**
ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ తెరట్‌పల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడోత్సవాలలో భాగంగావాలీబాల్ పోటీలను డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ,ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు లెనిన్ గువేరా ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నిరంతరం విద్యార్థి యువజన సమస్యలపై పోరాటాలే కాదు యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నరు. ప్రభుత్వం క్రీడలు నిర్వహించుకోవడానికి క్రీడాస్థలాలు ఏర్పాటు చేయాలన్నారు గత ప్రభుత్వం క్రీడాస్థలాల పేరుతో బోర్డులను నాటింది తప్ప ఎక్కడ క్రీడాస్థలాలను అభివృద్ధి చేయలేదన్నారు ఈ ప్రభుత్వం క్రీడా స్థలాలు ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో





డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, తేరాట్ పల్లి మాజీ ఎంపీటీసీ గౌరిగే సత్తయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఆచ్చిన శ్రీను, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ మరియు ప్రజా సంఘాల నాయకులు కట్ట శ్రీను, పబ్బు మారయ్య, వల్లూరు శ్రీశైలం, పగిళ్ల శ్రీశైలం, గిరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధోనియాల గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ నాయకులు విప్పలపల్లి జితేందర్ యాదవ్

**దేవరకొండ జనవరి 13, (వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండలం పరిధిలోని ధోనియాల గ్రామపంచాయతీ ప్రజలకి నూతన సంవత్సర సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ అదే విధంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.
ఈ సందర్భంగా ఇప్పలపల్లి జితేందర్ యాదవ్ ఒక ప్రకటనలో కొత్త సంవత్సరంలో సంక్రాంతి సందర్భంగా ధోనియాల గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని వాళ్లు ఎంచుకున్న రంగాలలో ముందంజలో వెళ్లాలని సంక్రాంతి పండుగ సందర్భంగా సిటీ నుంచి వచ్చిన ఆడపడుచులు కాని అన్నదమ్ములు గాని ఎలాంటి మనస్పర్ధలు లేకుండా ఎలాంటి గొడవలకు పడకుండా మద్యం తాగకుండా అందరూ సంతోషంతో ఈ యొక్క మూడు రోజుల సంక్రాంతి పండుగను అంగరంగ వైభ వంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన అన్నారు. పండగ సందర్భంగా యువత మద్యం సేవించి రోడ్లపై విచ్చలవిడిగా తిరగకూడదని తిరిగి ఏమైనా జరగరానిది జరిగితే ఆ యొక్క కుటుంబం చాలా క్షోభ పడుతుందని



ఆయన అన్నారు దయచేసి ఎవరు మద్యం సేవించి రోడ్లపై తిరగకూడదని ఆయన దోన్యాల గ్రామ ప్రజలను ఏడు కోవడం జరిగినది.



## సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన పిసిసి సభ్యులు పిఎసిఎస్ చందంపేట చైర్మన్ జాలే నరసింహారెడ్డి

**దేవరకొండ జనవరి 13 న్యూస్ (వార్తా వేదిక సూర్య):**
సూర్య దినపత్రికకు 2025 క్యాలెండరు ను సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పీసీసీ సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్ సోమవారం నాడుజాలే నర్సింహారెడ్డి కార్యాలయంలో సూర్య దినపత్రిక క్యాలెండర్ ను పిసిసి సభ్యులు జాలే నరసింహారెడ్డి, తిలక్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సూర్య దినపత్రిక ముందుకు సాగుతుందని, సమాజాన్ని చైతన్యపరిచే కథనాలను ఎన్నో ప్రచురిస్తూ, సూర్య దినపత్రిక పత్రికా రంగంలో ప్రముఖ భూమిక



పోషిస్తుంది అని ఆయన అన్నారు. నిజాన్ని నిర్భయంగా రాసే సూర్య విలేకరులను అభినందించారు అనంతరం దేవరకొండ సూర్య రిపోర్టర్ బోయినీ చంద్రమౌళి పిసిసి సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి, తిలక్ రెడ్డిని ని సన్మానించారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బందెల తిరుపతయ్య, సింగం నగేష్, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు : దబ్బటి శేఖర్



**చౌటుప్పల్ జనవరి 13 వార్త వేదిక సూర్య** సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ జిల్లా ప్రజలందరికీ భోగి , మకర సంక్రాంతి, కనుము శుభా కాంక్షలు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతికి పండుగ వచ్చిందంటే ఆడపడుచులు ఇంటి ముంగట్లో ముగ్గులు వేస్తూ, చిన్నారులు పతంగులు ఎగరవేస్తూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరుకుంటూ చిన్నారులు పతంగులు ఎగిరే వేసేటప్పుడు కరెంటు వైర్లకు దూరంగా ఉండాలని బిల్డింగ్‌పై ఎగరవేసేటప్పుడు జాగ్రత్త వహించాలని తల్లిదండ్రులు పర్యవేక్షణలో ఉండాలని కోరుకుంటూ జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్ దారుణం

**- మైలార్ దేవ్‌పల్లి డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ బిఆర్ఎస్ నాయకులు కొంపల్లి జగదీష్ నేత**



**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని ప్రభుత్వం అక్రమ అరెస్టు చేయడం దారుణమని మైలార్ దేవ్ పల్లి డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ బిఆర్ఎస్ నాయకులు కొంపల్లి జగదీష్ నేత అన్నారు. అకారణంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశంగా పాలన సాగిస్తున్నారని వివరించారు. ప్రశ్నించే గొంతును నొక్కడమే ప్రభుత్వం పనిగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇలాంటి అరెస్టులతో బీఆర్ఎస్ పార్టీని ఆపలేరని అన్నారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పీకర్‌కు వినతి పత్రం

**జగిత్యాల జనవరి 13 (వార్తా వేదిక సూర్య):** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సోమవారం కలసి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిన్న కరీంనగర్ లో జరిగిన సమీక్ష సమావేశంలో జగిత్యాల నియోజకవర్గ



అభివృద్ధి,సమస్యల పై చర్చించే సందర్భంలో ఎమ్మెల్యే హక్కులను భంగం కలిగించి నన్ను అడ్డుకొని, దుర్భాషలు మాట్లాడి, భౌతికంగా దాడి చేసి హక్కులకు భంగం కలిగించారని ,ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని స్పీకర్ కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన స్పీకర్ సమీక్ష సమావేశం నివేదిక తీసుకొని చర్యలు తీసుకుంటామని తెలిపారని ఆయన తెలిపారు.

## జకోవిచ్‌తో పోరాడి ఓడిన బసవరెడ్డి

నోవాక్ జకోవిచ్ - నిశేష్ బసవారెడ్డి మధ్య తొలి రౌండ్ రసవత్తరంగా సాగింది. తెలుగు మూలాలున్న 19 ఏళ్ల కుర్రాడు నిశేష్ తన ఆటతీరుతో అందరినీ ఆకట్టుకున్నాడు. కానీ ఈ రౌండ్ లో గట్టిగా పోరాడినప్పటికీ చివరికి ఓడిపోయాడు. దీంతో జకోవిచ్ తొలి రౌండ్ లో 4-6 6-3 6-4 6-2 విజయం సాధించి రెండో రౌండ్ కు అర్హత సాధించాడు. తొలి సెట్ లో నిశేష్ దూకుడు ప్రదర్శించాడు. పెద్దగా అనుభవం లేనప్పటికీ, ఈ తెలుగు సంతతి కుర్రాడు మాజీ వరల్డ్ నెంబర్ వన్ జకోవిచ్ కు గట్టిపోటీనిచ్చేలా ఆడాడు. అతడి జోరుకు జకోవిచ్ కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. నిశేష్ 4-6 తేడాతో పైచేయి సాధించాడు. కానీ ఆ తర్వాత సెట్లలో జకోవిచ్ పుంజుకోవడంతో నిశేష్ కు నిరాశ ఎదురైంది. 6-3 6-4 6-2 జకోవిచ్ గెలిచాడు. ఏదేమైనా స్టార్ ప్లేయర్ పై తొలి రౌండ్ లోనే విజయం సాధించిన నెల్లూరు కుర్రాడిపై తెలుగు క్రీడాభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. వైల్డ్‌కార్డ్ ద్వారా ఎంట్రీ ఇచ్చిన అతడు, ర్యాంకింగ్స్‌లో 133వ స్థానంలో ఉన్నప్పటికీ... ప్రపంచ మేటీ ఆటగాడినే వణికించడం గమనార్హం అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇకపోతే నిశేష్ పై జకోవిచ్ కూడా ప్రశంసలు కురిపించాడు. అద్భుతంగా పోరాడడంటూ కితాబిచ్చాడు. మ్యాచ్ చివరి వరకు నిశేష్ కనబర్చిన పోరాట పటిమ తనను ఎంతగానో ఆకట్టుకుందని చెప్పాడు. అతడి ప్రదర్శన తీరు తనను ఆశ్చర్యానికి గురి చేసిందని వెల్లడించాడు. కెరీర్ లో నిశేష్ అత్యుత్తమంగా రాణించాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపాడు. కాగా, రౌండో రౌండ్ లో జకోవిచ్ 21 ఏళ్ల పోర్చుగీస్ జేమీ ఫారియాతో తలపడనున్నాడు. ఈ టోర్నీలో ఎలాగైనా గెలిచి 25వ టైటిల్‌ను ఖాతాలో వేసుకోవాలని పట్టుదలతో ఉన్నాడు.








# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి**

**చౌటుప్పల్ జనవరి 13 వార్తా వేదిక సూర్య.** చౌటుప్పల్ మున్సిపాలిటీ 16 వార్డు చెరుకు బావి ఏరియాలో అఖిలభారత మహిళా సంఘం మరియు భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.

ఈ ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల సామాన్యుల మీద రోజు రోజుకు నిత్యవసర సరుకుల ధరలు ఆకాశం అంటుతున్నాయని అన్నారు, మరియు సామాన్య మధ్యతరగతి ప్రజల జీవితాలతో ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని అన్నారు. అదేవిధంగా మహిళలు దేశంలో అన్ని రంగాలలో ముందున్నారని ప్రజా సమస్యల మీద కూడా ముందుండి పోరాడి సాధించిన చరిత్ర మహిళలకు ఉందని యువత దేశం కోసం ముందుండి పనిచేయాలని అన్నారు.

సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యవర్గ సభ్యులు బత్తుల దాసు, డివైఎఫ్ఐ మున్సిపల్ కార్యదర్శి ఖయ్యూం పాషా మహిళా సంఘం నాయకురాలు బత్తుల జయమ్మ, దొడ్ల అందాలు నాయకులు పంతంగి సోమరాజు, వీరమల్ల యాదయ్య, ఎండి బాబు, ఎండి జానీ, సొల్లేటి శ్రీనివాస్ చారి, ఎల్లంకి సైదులు, బొంగు లింగస్వామి, బొంగు వెన్నెల కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు పాల్గొనడం జరిగింది.







# సాంప్రదాయ పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయం



## లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణ గోని దీపిక

**చౌటుప్పల్ జనవరి 13 (వార్తావేదిక సూర్య):** మున్సిపాలిటీ పరిధిలోని 11 వ వార్డులో కచ్చేరి వద్ద సోమవారం 11వ వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ ముగ్గుల పోటీల్లో మహిళలు చాలామంది పాల్గొని తన ప్రతిభను చూపించారు ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి అనంతరం బహుమతులు అందజేశారు మరియు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అలాగే భోగి మంటలు కార్యక్రమం వార్డు సభ్యులతో కలిసి నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాయకులు బిజెపి చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షు రాలు ఎడారి కల్పన యాదవ్, నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి బడుగు శ్రీరాములు గోష్క బిక్షపతి గోష్క పురుషోత్తం, దాసోజు బిక్షమాచారి వనం ధనంజయ ఘోషకి ధనంజయ తడక సురేఖ గోశిక నీరజ చింతకింది కిషోర్ ఒరగంటి పోవయ్య సోమ నాగలింగం పాండాల కిరణ్ రాజపేట ప్రవీణ్ చింతకింది సంపత్ గౌడ్ నందు పాండాల నవీన్ చింతకింది హరీష్ గోశిక నరహరి తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ | SPORTS

# షమీకి చోటు

**బుమ్రా, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్‌కు విశ్రాంతి**

**ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌కు భారత్ జట్టు ప్రకటన**

ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కు ప్రకటించిన భారత జట్టులో ఫేసర్ మహ్మద్ షమీ చోటు దక్కించుకున్నాడు. ఇంగ్లాండ్‌తో ఈ నెల 22 నుంచి జరగనున్న ఐదు టీ20ల సిరీస్‌కు భారత్ జట్టును బీసీసీఐ శనివారం రాత్రి ప్రకటించింది. 2023 నవంబర్‌లో వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో కుడి కాలు మడమకు గాయం కారణంగా షమి జట్టుకు దూరమయ్యాడు. 14 మాసాల విరామం తర్వాత ఇప్పుడు షమి జట్టులోకి రీఎంట్రీ



ఇవ్వడం విశేషం. నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్‌కు కూడా జట్టులో చోటు కల్పించారు. భారత జట్టుకు సూర్య కుమార్ యాదవ్ సారథ్యంవహించనున్నాడు. అక్సర్ పటేట్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. ముందుగా ఊహించినట్లుగానే స్టార్ పేసర్లు జస్‌ప్రీత్ బుమ్రా, సిరాజ్‌కు విశ్రాంతి కల్పించారు. అలాగే రిషభ్ పంత్, యశస్వి జైశ్వాల్, శుభ్‌మన్ గిల్‌కు కూడా విశ్రాంతి కల్పించారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలో ముంబైలోని స్టార్ హెూటల్‌లో జరిగిన బీసీసీఐ సెలక్షన్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఇంగ్లండ్ - భారత్ మధ్య టీ20 సిరీస్‌లో తొలి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డన్ మైదానంలో జనవరి 22న జరగనుంది. ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్ పూర్తయిన తర్వాత భారత్ - ఇంగ్లండ్ జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనుంది. ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ ముగిసిన వారంలోజుల్లోనే కీలకమైన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది.

**టీమిండియా:** సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), సంజూ శాంసన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, రింకూ సింగ్, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్(వైస్ కెప్టెన్), హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, మహ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్).



# 'గేమ్ చేంజర్'కు బెదిరింపులు

కోట్లకు కోట్ల రూపాయల ఖర్చుచేసి గ్లోబల్ రేంజ్‌లో ఇమేజ్ ఉన్న ఒక స్టార్ హీరో మూడేళ్లకు పైగా కష్టపడి చేసిన సినిమా విడుదల రోజు నెట్టింట లీక్ అయితే ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.

సంక్రాంతికి గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో 'దిల్' రాజు, శిరీష్ నిర్మించిన 'గేమ్ చేంజర్ విడుదల రోజే ఆన్‌లైన్‌లో పైరసీ ప్రింట్ లీక్ అయ్యింది. దీని వెనుక సుమారు 45 మందితో కూడిన ఒక ముఠా ఉంది. గేమ్ చేంజర్' విడుదల ముందు నిర్మాతలతో పాటు చిత్ర బృందంలోని కీలక వ్యక్తులు కొందరికి సోషల్ మీడియా, అలాగే వాట్సాప్‌లలో కొంత మంది నుంచి బెదింపులు వచ్చాయి. తాము అడిగిన అమౌంట్ ఇవ్వకపోతే సినిమా పైరసీ ప్రింట్ లీక్ చేస్తామని గొడవకు దిగారు. 'గేమ్ చేంజర్' విడుదలకు రెండు రోజుల ముందు సినిమాలో కీలక ట్విస్టులను సోషల్ మీడియా అకౌంట్‌లలో షేర్ చేశారు. ఇక విడుదలైన తర్వాత హెూచ్‌డి ప్రింట్ లీక్ చేయడమే కాదు... టెలిగ్రామ్, సోషల్ మీడియాలో ఆడియన్స్ అందరికీ షేర్ చేశారు. 'గేమ్ చేంజర్' చిత్ర బృందాన్ని బెదిరించిన, పైరసీ ప్రింట్ లీక్ చేసిన 45 మంది మీద ఆధారాలతో సహా సైబర్ క్రైమ్‌లో కంప్లైంట్ చేసింది టీం. ఆ 45 మంది కలిసి ఓ ముఠాగా ఏర్పడి 'గేమ్ చేంజర్' మీద నెగెటివిటీ స్ప్రెడ్ చేశారా? పైరసీ ప్రింట్ లీక్ చేశారా? లేదంటే వాళ్ళ వెనుక ఎవరైనా ఉన్నారా? అనేది తెలియాల్సి ఉంది.




# 'మజాకా' అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ - సందీప్ కిషన్

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ



చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్ పై రాజేష్ దండా, ఉమేష్ కెఆర్ బన్సాల్ నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్‌టైనర్‌లో రీతు వర్మ హీరోయిన్ . మజాకా హైలీ ఎంటర్ టైనింగ్ టీజర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. మాస్ ఎంటర్‌టైనర్‌లను రూపొందించడంలో త్రినాధ రావు నక్కిన మరోసారి తన మార్క్ చూపించారు. హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ..అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. ఇది నా 30వ సినిమా. దీన్ని ఒక భాధ్యతగా భావిస్తున్నాను. నా గత సినిమాలు భైరవకోన, రాయన్ మంచి రిజల్ట్ ఇచ్చాయి. ఆడియన్స్ నా నుంచి మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ని కోరుకుంటున్నారని వారితో మాట్లాడినప్పుడు తెలిసింది. ముప్పై సినిమాలు చేయడం అంటే ప్రేక్షకులు ఇచ్చిన వరం. వారు కోరుకున్న సినిమా చేయడం నా బాధ్యత. అలాంటి సమయంలో 'మజాకా' నా దగ్గరకి వచ్చింది. 'మేము వయసుకు వచ్చాం' సినిమా చూసినప్పటి నుంచి త్రినాధ్‌తో పని చేయాలని వుండేది. ఫైనల్‌గా 'మజాకా'తో కుదిరింది. ఖచ్చితంగా పోస్టర్ పై చాలా పెద్ద నెంబర్ కనిపిస్తుంది. అందరికీ థాంక్ యూ' అన్నారు.

# 'నాగబంధం' నుంచి రుద్రగా విరాట్ కర్ణ

హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ 'నాగబంధం' నుంచి రుద్రగా యువ హీరో విరాట్ కర్ణ ప్రీ-లుక్ ఇటీవల విడుదలై మంచి బజ్ క్రియేట్ చేసింది. పాషనేట్ ఫిల్మ్ మేకర్ అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న ఈ గ్రాండ్-స్కేల్ ప్రాజెక్ట్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను రానా దగ్గుబాటి లాంచ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ లో విరాట్ కర్ణ ఫెరోషియస్ రగ్గడ్ అవతార్ లో సాలిడ్ ఫిజక్ తో కనిపించారు. యాక్షన్-ప్యాక్డ్ పోస్టర్ లో అతని సిక్స్-ప్యాక్ అబ్స్ ప్రజెంట్ చేస్తోంది. కర్ణను స్టన్నింగ్ అవతార్‌లో, సముద్రంలో భయంకరమైన మొసలితో పోరాడుతున్నట్లు



చూపిస్తున్న ఫస్ట్ లుక్ అదిరిపోయింది. తన ఒట్టి చేతులు, తాడుతో మొసలి నోరు తెరిచి పట్టుకున్న రుద్ర డేరింగ్ నేచర్ ఆకట్టుకుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా క్యురియాసిటీని క్రియేట్ చేసింది. 'ది సీక్రెట్ ట్రెజర్' అనే ట్యాగ్‌లైన్‌తో 'నాగబంధం' ఒక ఎపిక్ అడ్వంచర్ గా రూపుదిద్దుకుంటోంది. అభిషేక్ నామా కథ స్క్రీన్‌ప్లే రెండింటికీ తనదైన విజన్ తీసుకువస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్‌తో కలిసి నిక్ స్టూడియోస్ ఆధ్వర్యంలో కిషోర్ అన్నపురెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా గర్వంగా సమర్పిస్తున్నారు.



# రాష్ట్రాలు దాటిన 'బేబి' వైష్ణవి చైతన్య క్రేజ్

తెలుగు చిత్ర పరిశ్రమలో తెలుగు అమ్మాయిలకు అవకాశాలు రావడమన్నది మిరాకిల్ అన్నట్లుగా పరిస్థితులు తయారయ్యాయి. అందం, అభినయం ఉన్నప్పటికీ తెలుగు భామలను దర్శక నిర్మాతలు ఎందుకో పట్టించుకోవడం లేదు. కానీ కొందరు తెలుగు అమ్మాయిలు మాత్రం ఇలాంటి వాటికి అతీతమని నిరూపిస్తున్నారు. టాలెంట్ ఉంటే ఎప్పటికైనా అవకాశాలు అవే వెతుక్కుంటూ వస్తాయని ప్రూవ్ చేస్తున్నారు. ఇలాంటి వారిలో వైష్ణవి చైతన్య ఒకరు. షార్ట్ ఫిల్మ్ ద్వారా కెరీర్ మొదలుపెట్టిన వైష్ణవి చైతన్యకు యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది. లవ్ ఇన్ 143 అవర్స్, ది సాఫ్ట్‌వేర్ డెవలపర్, అరెరె మానస, మిస్సమ్మ వంటి షార్ట్ ఫిల్మ్ వైష్ణవి చైతన్యకు పాపులారిటీ తెచ్చిపెట్టాయి. వచ్చిన ప్రతి అవకాశాన్ని ఒడిసిపట్టుకుని చిన్న పాత్రయినా సరే ఒప్పుకుని తన ముద్ర వేసింది.







# ఇండియన్ ఇండస్ట్రీలో మొదటి 500 కోట్లు కలెక్ట్ చేసిన సినిమాలు

ప్రస్తుతం ఇండియన్ మార్కెట్‌లో భారీ సినిమాకు హిట్ టాక్ వస్తే 1500 కోట్లకు పైగానే కలెక్షన్లు అందుకుంటున్నాయి. రీసెంట్‌గా పుష్ప 2 1800 కోట్ల మార్క్‌ను టచ్ చేయడంతో ఈ ట్రెండ్ స్పష్టమైంది. అయితే ఒకప్పుడు 500 కోట్ల మార్క్ అనేది చాలా ప్రత్యేకమైనదిగా భావించబడింది. మొదటగా ఈ రికార్డును బాలీవుడ్‌లో ఆమిర్ ఖాన్ సాధించారు. ఇండియన్ ఇండస్ట్రీల వారిగా మొదటిసారి 500 కోట్లు అందుకున్న సినిమాలు ఈ విధంగా ఉన్నాయి. బాలీవుడ్ నుంచి ధూమ్ 3 2013లో విడుదలైన ధూమ్ 3 బాలీవుడ్‌లోనే మొదటిసారి 500 కోట్ల క్లబ్‌లో చేరిన చిత్రం. అమీర్ ఖాన్ డిఫరెంట్ యాక్టింగ్ స్కిల్స్, అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్‌లు, వరల్డ్ రేంజ్ ఆడియెన్స్ కు తగిన గ్రాండ్ విజువల్స్ ఈ సినిమాను భారీ విజయంగా నిలిపాయి. ధూమ్ సిరీస్‌లో మూడో భాగంగా వచ్చిన ఈ సినిమా, భారతీయ ప్రేక్షకులతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ప్రభావం చూపించింది. టాలీవుడ్ నుంచి బాహుబలి బాహుబలి: ది బిగినింగ్ 2015లో భారతీయ సినిమా చరిత్రలో సరికొత్త ట్రెండ్ ను ప్రారంభించింది. రాజమౌళి దర్శకత్వంలో, ప్రభాస్, రానా, అనుష్క, తమన్నా నటనతో టాలీవుడ్‌ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లింది. అత్యున్నత సాంకేతికత, విలువలు కలిగిన కథనంతో ఈ సినిమా మొదటిసారిగా టాలీవుడ్ నుంచి 500 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ సినిమా తరువాత వచ్చిన బాహుబలి 2 అయితే ఆ రికార్డులను మరింతగా అధిగమించింది. కోలీవుడ్ నుంచి 2.0 2018లో రజనీకాంత్, అక్షయ్ కుమార్ ముఖ్య పాత్రల్లో నటించిన 2.0 కోలీవుడ్ నుంచి 500 కోట్ల క్లబ్‌లో చేరిన తొలి చిత్రం. శంకర్ విజువల్ ఫీస్ట్, రజనీకాంత్ క్రేజ్, అద్భుతమైన విఎఫ్ఎక్స్ వర్క్ ఈ సినిమాను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాయి. భారతీయ సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో ఇది ఓ బిగ్ మూవీగా నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా ఈ చిత్రానికి విశేష ఆదరణ లభించింది. సాండల్‌వుడ్ నుంచి కేజిఎఫ్ 2 2022లో విడుదలైన కేజీఎఫ్ చాప్టర్ 2 సాండల్‌వుడ్ నుండి 500 కోట్ల క్లబ్‌లో చేరిన మొదటి చిత్రం. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో యశ్ నటన, పవర్‌ఫుల్ స్క్రీన్‌ప్లే ఈ సినిమాకు మాస్ అప్పీల్‌ను తీసుకు వచ్చాయి. ఈ చిత్రం కేవలం భారతీయ మార్కెట్‌ను కాదు, అంతర్జాతీయ మార్కెట్‌ను కూడా కదిలించింది. సాండల్ వుడ్‌లోనే కాదు, పాన్ ఇండియా స్థాయిలో ఒక పెద్ద విజయంగా నిలిచింది. ఇవి చూసినప్పుడు, ఇండియన్ సినిమా ఇండస్ట్రీల అభివృద్ధి, వారి మార్కెట్ విస్తరణ స్పష్టంగా కనిపిస్తోంది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్, కోలీవుడ్, సాండల్‌వుడ్ వరకు భారతీయ సినిమాలు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. 500 కోట్ల క్లబ్ అప్పట్లో ప్రత్యేకమైన మైలురాయిగా ఉన్నప్పటికీ, ప్రస్తుతం పాన్ ఇండియా హీరోలకు 1000 కోట్ల మార్క్ సాధించడం మినిమమ్ టార్గెట్‌గా మారింది.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**